స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 15 సంచిక 115 | హైదరాబాద్ | శనివారం | 5 - 5 - 1962 | 4 పేజీలు 7 నయాపైసలు

మంగ్లా డాంవద్ద విమానాశ్రయ నిర్మాణానికి పాకిస్తాన్ ప్రయత్నాలు

శ్రీనగర్, మే 4

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో నిన్న మీర్పూర్ జిల్లాలో మంగ్లాడాంవద్ద ఒక విమానాశ్రయ నిర్మాణానికి పాకిస్తాన్ ప్రయత్నాలుచేస్తున్నది. ఈ విమానాశ్రయానికి వాణిజ్య ప్రయోజన మేమీఉండదు.

ఈవిమానాశ్రయం రన్‌వే 5800 అడుగుల పొడుగు ఉంటుంది. 800 అడుగుల వెడల్పు ఉంటుందట. పశ్చిమ పాకిస్తాన్‌తో మంగ్లాడాం ప్రాంతానికి రైలుమార్గాలు కూడా వేయబడుతున్నాయి.

పశ్చిమ ఇరియన్‌కై డచ్చి-ఇండొనీషియా సమరం ప్రారంభం

దిహేగ్, మే 4: డచ్చి న్యూగినీ స్వాధీనానికై విముక్తి సమరాన్ని ఇండొనీషియా గత శుక్రవారం ప్రారంభించినట్లు తెలుస్తున్నది. ఇండొనీషియా పారాట్రూపర్లు ఏప్రిల్ 27 న పశ్చిమ ఇరియన్ తీరపట్టణం ఫాక్-ఫాక్‌పై దింపబడినారట. ఈప్రాంతంలో యిప్పుడు యుద్ధం సాగుతున్నట్లు రాత్రి ఇండొనీషియా, డచ్చి ప్రభుత్వాలు ప్రకటించాయి. పనామాకాలువ ద్వారా 850మంది సైనికులతో విమానాలతో ఒకడచ్చి యుద్ధనౌక యుద్ధప్రదేశానికి పంపబడుతున్నదట. ఇండొనీషియా దురాక్రమణ జరిపినట్లు సమితికి నేడు నెదర్లాండ్సు ఫిర్యాదు చేసింది కూడా.

కాశ్మీర్ భారతాంతర్భాగం, దీన్ని మార్చజూస్తే రష్యా సహించదు

బలప్రయోగం ద్వారా కాశ్మీర్ సమస్యను పరిష్కరించం

పాకిస్తాన్ ఆక్రమిత భాగాన్ని ఖాళీ చేయాలని శ్రీ కృష్ణమీనన్ స్పష్టీకరణ

న్యూయార్క్, మే 4

కాశ్మీరు సమస్యపై భద్రతామండలి నిన్న చర్చ జరిపింది. శుక్రవారమునాడు గూడా ఈసమస్యపై చర్చ కొనసాగుతుంది.

భారత రక్షణ మంత్రి కృష్ణమీనన్ తమ ప్రభుత్వము ఈ సమస్యపై బలప్రయోగానికి దిగబోవడములేదని ప్రపంచ శాంతికి భంగము కలిగించదని స్పష్టము చేశారు.

"భారతప్రభుత్వము మొదటి నుండి తెలుపుతూనే ఉన్నది. మేము ఇప్పుడున్న పరిస్థితిలో మార్పు తేదలవడములేదు" అని కృష్ణమీనన్ అన్నారు.

పాకిస్తాన్ కోర్కెపై భద్రతా మండలి సమావేశమవుతున్నది పాక్ ప్రతినిధి జఫరుల్లాఖాన్ కాశ్మీర్ సమస్యపై ఎట్టి రాజీ కుదరలేదని తెలిపాడు. ఆవిధంగా అతను అనడంలో ప్రత్యక్ష సంప్రదింపులవల్ల ఎట్టిప్రయోజనం కలుగలేదని ధ్వనిస్తున్నది 1949 నుండి భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు చెప్పుతూనే ఉన్నది. కాశ్మీర్ సార్వభౌమాధికారం గూర్చి సంప్రదింపులకు వీలులేదని కృష్ణమీనన్ తెలిపారు.

భారతప్రధాని నెహ్రూ కాశ్మీర్ సమస్యపై సంప్రదింపులకు పాక్ అధ్యక్షుని ఆహ్వానించారు. ఈలోగా పాకిస్తాన్ భద్రతామండలిలో దీనిని చర్చకు తెచ్చింది. ఒకేతడవ రెండు స్థలాలలో సంప్రదింపులు సాధ్యం కావు. భద్రతా మండలిలో జఫరుల్లాఖాన్ చేసిన వాదనలో ఏమాత్రము క్రొత్తదనం కనిపించలేదు. పాకిస్తాన్ క్రొత్త ప్రతిపాదనను ఏదీ చేయలేదు.

మీనన్ ఇంకా ఇలా తెలిపారు:-

ఈమధ్య కొందరు భారత నాయకులుచేసిన ప్రకటనలు కాశ్మీర్ పరిస్థితిని తీవ్రతరం చేశాయని జఫరుల్లా ఆరోపించారు కాని ఏమైనా ఈసమస్యపై ఉద్రేకతపెరిగిన అది పాకిస్తాన్ వల్లనే కాని భారతదేశంవల్ల కాదు. భారతదేశమే తనకు తానుగా ఎప్పుడూ బలప్రయోగానికి దిగబోదు. అదే విధంగా కాశ్మీర్‌లో ప్లెబిసైట్ ప్రసక్తేలేదు. ప్లెబిసైట్‌కు భారతదేశం అంగీకరించబోదు. యుద్ధవిరమణ రేఖప్రాతిపదికపై పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరుపడం జరుగదు. పాకిస్తాన్ తాను ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీచేయవలసిందే. ఆజాద్ కాశ్మీర్ అని పాకిస్తాన్ చెప్పుతున్న ప్రాంతం కేవలం చానివలసమాత్రమే. చైనా - పాకిస్తాన్‌లు రెండూ తమ రాజ్యాన్ని విస్తరించుకొన చూస్తున్నాయి, భారతదేశం చైనాతో వివాదపడి ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకొని పాకిస్తాన్ లాభపడ చూస్తున్నది, పాకిస్తాన్‌కు దాని సైన్యాన్ని కాశ్మీర్ వైపు పంపవలసిన అవసరం ఎందుకు కలిగింది? సైన్యాన్ని పంపడానికి దానికి ఏమి హక్కు ఉన్నదో? భద్రతా మండలి విచారించాలి.

పాకిస్తాన్‌కు ప్రజాస్వామ్యం ప్లెబిసైట్ ఎన్నికలు అను అంశాలపై మాట్లాడే హక్కులేదు. తన దేశంలో గల 90 మిలియన్ ప్రజలలో 80 వేల మందికిమాత్రమే ఓటుహక్కుఇచ్చింది. భారతదేశంలో కాశ్మీర్ అవిభాజ్యమైన భాగం అక్కడ ప్లెబిసైట్ జరుగనేరదు. ఇండొనీషియా మరియు పాకిస్తాన్ తర్వాత అధిక ముస్లిములుగల దేశం ప్రపంచంలోకెల్లా భారతదేశమే. భారతదేశంలో 60 మిలియన్‌ల ముస్లిములు ఉన్నారు. అందువల్ల మత ప్రాతిపదికపై కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందాలనే వాదనలో అర్థంలేదు. పాకిస్తాన్ - చైనాతో భారత భూభాగం గూర్చి చేసుకొనే ఎట్టి ఒప్పందాలను భారతదేశం గుర్తించబోదు. పాకిస్తాన్ బెదిరింపుకు భారతదేశం ఎప్పుడూ లొంగదు

భారత రక్షణ మంత్రి ప్రసంగం తర్వాత యు. ఎస్. ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ మీనన్‌తో కరచాలనంచేసి అభినందనల తెలిపారు. కాశ్మీర్‌పై భారతదేశపు వాదాన్ని చక్కగా వినిపించాడని అన్నారు.

ప్రభుత్వ ద్రవ్యదుర్వినియోగనేరం

హైద్రాబాదులోనిపురావస్తుశాఖ ఆఫీసరుకు జైలుశిక్ష

న్యూఢిల్లీ, మే 4

హైద్రాబాదులోని పురావస్తుశాఖలో అసిస్టెంటు కెమిస్టుగా (1వ తరగతి ఆఫీసరు) పనిచేస్తున్న డాక్టరు ఎస్- పరమశివన్‌కు ప్రభుత్వ ధనం దుర్వినియోగము చేసినందుకుగాను ఆరునెలల జైలుశిక్ష, రూ. 2060లు జుర్మానా విధించారు.

అజంతా, ఎల్లోరా ఇంకా ఇతర ప్రదేశాలలోని పురావస్తుశాఖకు చెందిన చిత్రాలు చెడకుండా భద్రపరిచేందుకుగాను రసాయనాలు కొన్నట్లు దొంగలెక్క వ్రాసి నిందుతుడు రూ 4240లు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశాడని తనుగొనబడింది. కొన్నితప్పుడు క్యాష్ బిల్లులు సృష్టించడమే కాకుండా అయన ప్రభుత్వాన్ని మోసగించడానికి క్యాష్ పుస్తకము, స్టాక్ పుస్తకం మొదలైన వాటిలో అబద్ధపు లెక్కలు వ్రాశాడు.

ఆర్.టి.సి. సర్వీసుల అసంతృప్త పరిస్థితి

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో ప్రయాణీకుల కడగండ్లు

(మా ప్రత్యేక విలేఖరి)

విజయవాడ, మే 4

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు నిర్వహిస్తున్న బస్సుసర్వీసులు ప్రయాణీకులకు సహాయం ఉపయోగపడకుండాపోతున్నాయి. కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో బస్సు సర్వీసులు జాతీయంఅయి మూడు సంవత్సరాలు దాటినా అవి నడిపేతీరు ఒక పద్ధతిలో పడలేదు.

ఎండాకాలంవచ్చింది. ప్రయాణీకులు పెళ్ళి శుభ్రాలు, వేరేవి శలవని ఎక్కువగా ప్రయాణాలుచేసే కాలం ఇది. అందుచేత నిజానికి ఈ సర్వీసులు ఇంకా ఎంతో సౌకర్యవంతంగా నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారు శ్రద్ధచూపవలసింది. అలాగాక ఏ బస్ స్టాండ్‌లో చూసినా మందుమెండలో క్యూలలో నిలబడే ప్రయాణీకుల వరసలే కనిపిస్తున్నాయి. విజయవాడలో మాత్రం ఏ సిమెంటు రేకుల ఆచ్ఛాదనమో వున్నది గాని, గుంటూరు బస్సుస్టాండ్‌లో అదీలేదు. సగటున చూస్తే ఒక ప్రయాణీకుడికి గుంటూరు-విజయవాడలమధ్య ప్రయాణంచేసే కాలం గంటయినా టిక్కట్లు తీసుకునేందుకు దానికి రెట్టింపు కాలం వ్యయమౌతున్నది దీనిని సవరించడానికి బస్సులను నియమ ప్రకారం, ఇంకా ఎక్కువ సంఖ్యలో నడపాలి. లేకుంటే జాతీయంచేసిన ప్రయోజనాన్ని ప్రజలు పొందలేరు.

ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖమంత్రి ఇటీవల హైద్రాబాద్‌లో డివిజనల్ కంట్రోలర్లసభలో ప్రసంగిస్తూ వేళకు బస్సులు నడపవాలని హెచ్చరించారు. అయితే అది ఎంతవరకు ఆ కంట్రోలర్లు అమలుజరుపుతున్నారనేది ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

పోతే రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ అటు ప్రయాణీకులకూ, ఇటు పనివారికి కూడా ఉపయోగించడంలేదని ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీవేదుల జగన్నాథరావు అంటున్నారు. పనివారికి జీతాలు చాలవని, ప్రమోషనులు సక్రమంగా వుండటంలేదని ఆయన విమర్శ. దానికిఅయన వారిని సమ్మెకు సిద్ధం కావలసిందని కూడా విజ్ఞప్తి చేశారు.

అయితే పనివారు కొన్ని నియమాలను పాటించడం జరగటంలేదనికూడా చెప్పవలసి వస్తున్నది. మచ్చుకు వారు వేసవికాలం ఆవడంచేతనేమో కొందరు యూనిఫారాలు ధరించడమేలేదు, బస్సులలో ధూమపానం చేయరాదనే నిబంధనను అమలుజరపడానికి వారు ఏ మాత్రం ప్రయత్నించడంలేదు. ధూమపాన విరక్తిపరులకూ స్త్రీలకూ ఇది ముఖ్యమయిన విషయం. ప్రజలు క్యూలో నిలుచొని బస్సులలో ధూమపానంమాని అధికారులకూ, ఇతర ప్రయాణీకులకూ తోడ్పడి సహకరించాలి కూడా.

నిటీ బస్సులు

విజయవాడ, బందరుపట్టణాలలోని నిటీబస్సులు జాతీయంచేయంని అంటున్నారు. మరి గుంటూరు మాటో- ఏమయినా జాతీయం చేయనంతమాత్రాన ఆ బస్సు సర్వీసులను సక్రమముగానడిపించడానికి పూనుకోకుండా ప్రభుత్వం ఎందుకు జాలహరణ చేస్తున్నదో తెలియదు.

విజయవాడలోని లేబర్ కాలనీ నుంచి మొగల్రాజపురానికి ఒకసర్వీస్ రూటును ప్రవేశపెట్టాలని ఆందోళన జరుగుతున్నది ఇది కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

విజయవాడ అపరిశుభ్రత

విజయవాడ పట్టణంలో యేవో కొన్ని పెద్ద రోడ్లలో తప్ప మిగిలిన రోడ్లు, సందులూ నానా గలీజుగా ఉంటున్నాయి. రోజూ వచ్చే మంత్రులకు కొరతలేదు. దానికిగాను ప్రభుత్వ

(చివరపేజీ చూడుడు)

భద్రతాసంఘంలో సోవియట్ ప్రతినిధి ఉద్ఘాటన

నిజంగా పాకిస్తాన్ శాంతినేకోరితే ఇండియాపలె బలప్రయోగానికి పూనుకోబోమని ప్రకటించడం అవసరమని వివరణ

న్యూయార్క్, మే 4

భద్రతా సంఘంలో యీవేళ కాశ్మీర్ వ్యవహారం చర్చకు వచ్చినప్పుడు రష్యా భారతదేశాన్ని పూర్తిగా అసందిగ్ధంగా బలపరిచింది. పాకిస్తాన్‌దళాలు వైదొలిగిన పరిస్థితుల్లో ప్లెబిసైటుఎన్నడో 14 సంవత్సరాలక్రితమే జరపాల్సిందిగాని యిప్పుడు దాని షరతులేమీ అమలుకాకుండానే మురిగిపోయిన సూచనను లేవనెత్తడం పనికిరాదని రష్యా ప్రతినిధి ప్లాటాన్ మొరాజోవ్ అన్నాడు.

కాశ్మీర్ భారతాంతర్భాగమేనని ఆ కాశ్మీర్ జీవితపద్ధతిని మార్చడానికి గాని తలక్రిందులు చేయడానికి గాని తెచ్చే ఏప్రతిపాదనలనైనా రష్యా సహించదనీ మొరజోవ్ వక్కాణించాడు. భారత రిపబ్లిక్‌లో ఒక రాష్ట్రంగా కాశ్మీర్‌ను కాశ్మీర్ ప్రజలే నిర్ణయించుకున్నారనీ ఈ సమస్యకూ మత సమస్యకూ ముడిపెట్టదలిస్తే మాత్రం ఆసియాప్రజల సమైక్యతా విచ్ఛిత్తికి ఇండియా పాకిస్తాన్లమధ్య అనిర్ణీత సంబంధాల క్లిష్టపరిస్థితులకు తోడ్పడదలచే వారికి లాభకరంగుతుందని ఆతడు హెచ్చరికచేశాడు.

బలప్రయోగానికి ఇండియాదిగదని శ్రీమీనన్ ప్రకటించినందుకు హర్షం వెల్లడిస్తూ నిజంగా పాకిస్తాన్ శాంతినే కోరేట్లయితే అటువంటి ప్రకటన పాకిస్తాన్ ప్రతినిధి కూడా చేయాలని మొరజోవ్ కోరాడు-

మొరజోవ్ ప్రసంగాన్ని పాక్ ప్రతినిధిజఫరుల్లాఖాన్ తాపీగాకూర్చుని విన్నాడు. తిరిగి భద్రతాసంఘం రేపు సమావేశమౌతుంది-

పాణ్యం సిమెంటు కార్మికుల సమ్మె

బాష్పవాయువుప్రయోగం, నిషేధాజ్ఞలు

హైద్రాబాద్, మే 4

కర్నూలుజిల్లా పాణ్యంలోని సిమెంటు ఫ్యాక్టరీ వర్కర్లు నేటికి 7 దినాలనుండి సమ్మె చేస్తున్నారు. నిన్న 8 వందలమంది కార్మికులు ఫ్యాక్టరీకి యితర ప్రాంతాల నుండి తెప్పించబడుతున్న కార్మికులుగల ఒక బస్సును అటకాయించ ప్రయత్నించగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు ప్రయోగము చేశారు- కార్మికులు రాళ్ళుదువ్వడం వల్ల 18గురు పోలీసులు 8 గురు కార్మికులు గాయపడ్డారు. 26 గురిని కస్టడీలోకి తీసుకున్నారు.

పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ ప్రాంతంలో 144వ సెక్షన్ అమలు పరచబడుతున్నది-

మంత్రి పదవులు ఇవ్వబడుతున్న తీరు

యోగ్యతలనుబట్టికాదని ఎమ్. సి. ఛాగ్లా విమర్శ

బొంబాయి, మే 4

బ్రిటన్‌లో భారత హైకమీషనరుగా నియమింపబడిన ఎమ్ సి. ఛాగ్లా నిన్న సాయంత్రము ఇక్కడ మాట్లాడుతూ కొన్నితడవల మంత్రుల నియామకాలు యోగ్యతలబట్టిగాక ఏదో ఒకవర్గము, కులము లేక ప్రాంతాన్ని సంతృప్తి పరచడానికి జరుగుతుంటాయని ఇందువల్ల జాతీయ సమైక్యతకు దోహదము లభించేబదులు జాతీయ ఐక్యత సమస్య మరింత క్లిష్టము అవుతుందని అభిప్రాయపడినారు.

తమ గౌరవార్థము ప్రోగ్రెసివ్ గ్రూపు ఏర్పాటు చేసిన సమావేశములో ప్రసంగిస్తూ శ్రీఛాగ్లా ఉన్నత స్థానాలలో ఉన్నవారు జాతీయ సమైక్యతా ప్రయోజనాలను వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటారని అల్పసంఖ్యాకులకు ఇతరులకు ప్రత్యేక సౌకర్యాలు కలిగించడమువల్ల ఇట్టి అడ్డుగోడలు సృష్టించబడుతున్నవని అన్నారు. అల్పసంఖ్యాక వర్గాలను ఈ విధంగా విడిగా ఉంచకుండా జాతీయ జీవన ప్రధాన ప్రవాహంలో కలిసిపోయేలా చేయవలెనన్నారు.

జాతీయ సమైక్యత నేడు దేశానికి ప్రధాన ఆవశ్యకత. భారత దేశము మతపాతిక రహితమైనది. ప్రతి ఒక్క పౌరునికి సమాన అవకాశాలు హక్కులు ఉన్నాయి.

గంగవరంలో 300 ఇళ్లు దగ్ధం

ఒక యువతి మృతి కూడా

హైద్రాబాదు, మే 4

విశాఖపట్నం జిల్లా గంగవరం గ్రామంలో మే 2న అగ్నిప్రమాదం సంభవించి 300 ఇళ్ళు పరశురామప్రతి అయ్యాయనీ 26 సంవత్సరాల యువతి మరణించిందనీ యిక్కడికి వర్తమానం అందింది.

.....

ఎయిర్ లైన్స్ విమానంలో అగ్ని ప్రమాదం

కలకత్తా మే 4

ఇక్కడ డమ్ డమ్ విమానాశ్రయంలో గల ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ స్కైమాస్టర్ విమానములో నిప్పంటడంవల్ల పదకొండు మందికి గాయాలుతగిలాయి ఈవిమానం అధికముగా దెబ్బతిపోయింది.

మండల, తాలూకా కమిటీల రద్దుకు నిర్ణయం

ప్రదేశ్ కార్యవర్గం సమ్మతి: ఇకపై 26వేల గ్రామ, 445సమితి, 22జిల్లాకాంగ్రెసు కమిటీల ఏర్పాటు

హైద్రాబాదు, మే 4

మండల కాంగ్రెసు కమిటీల్ని, తాలూకా కాంగ్రెసు కమిటీల్ని రద్దుపరచి వాటిస్థానే గ్రామ, పంచాయతీ సమితి స్థాయిల్లో కాంగ్రెసు కమిటీల ఏర్పాటునకు నేడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. ఎ.ఐ.సి.సి. సమ్మతి లభించిన ప్రదేశ్ నియమావళి సవరించబడిన పిమ్మట యీ నిర్ణయం అమల్లోకి వస్తుంది.

ఈకార్యవర్గ నిర్ణయము అమల్లోకి వస్తే గ్రామ, పంచాయత్ సమితి, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో కాంగ్రెసు కమిటీలుంటాయనీ రెండు లక్షలు మించి జనాభాఉన్న పట్టణాల్లో జిల్లా కాంగ్రెసు కమిటీలుంటాయనీ ప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తెలిపారు- ప్రస్తుతము రాష్ట్రములో 16వేల మండల కాంగ్రెసు కమిటీలున్నాయి- ఇకమీదట రాష్ట్రములోని 26వేల గ్రామాల కొక్క కాంగ్రెసు కమిటీ ఉంటుంది. వాటిపై పంచాయతిసమితి స్థాయిలో 445 సమితి కాంగ్రెసు కమిటీలుంటాయి- వాటిపైన 20 జిల్లాలకు గ్రేటర్ హైదరాబాదు. విజయవాడలకు మొత్తము 22 జిల్లా కాంగ్రెసు కమిటీలుంటాయని శ్రీ బ్రహ్మయ్య వివరించారు- 1931 జనాభా లెక్కల ప్రకారము కాంగ్రెసు సిద్ధాంత వర్గాలు విభజింపబడుతాయనీ కాగా ప్రదేశ్ కాంగ్రెసుకుఇప్పటివలె 300మందికాక 350 మంది ప్రతినిధులుంటారనీ తదనుగుణముగా ఎ- ఐ- సి- సి- కి రాష్ట్ర ప్రతినిధుల సంఖ్యకూడా పెరుగుతుందనీ శ్రీ బ్రహ్మయ్య చెప్పారు-

ఇటీవలి ఎన్నికల్లో అధికార అభ్యర్థులకు వ్యతిరేకముగా పనిచేసిన కాంగ్రెసు వారిని గురించి వచ్చిన ఫిర్యాదులు డి- సి- సి- లకు పంపబడ్డాయనీ ఒక నెలలోగా డి- సి- సి- లు తమ అభిప్రాయాలు అందజేయాలని కోరబడిందనీ ఆ నివేదికలందిన తరువాత పి- సి- సి- నిర్ణయాలు తీసుకుంటుందనీ కూడా శ్రీ బ్రహ్మయ్య తెప్పారు. ఈ ఫిర్యాదులకు చెందిన కాంగ్రెసు వారు ఎందరున్నారో తెలియదు కాని మొత్తము 800 ఫిర్యాదులు వచ్చాయని అయన అన్నారు-

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని తుచ తప్పకుండా అమలు పరచడానికి అనువయిన వాతావరణాన్ని కల్పించడములో తనకు సాయపడాల్సిందిగా శ్రీ బ్రహ్మయ్య మంత్రులను కోరానని పేర్కొంటూ ఆంధ్రప్రాంతంలో నిర్దుష్టంగా అమలు పరచకుండా తెలంగాణాకు మద్యనిషేధాన్ని విస్తరించడం మంచిది కాదన్నారు.

నేటి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికూడా హాజరయ్యారు.

(శ్రీ) బ్రహ్మయ్య 7వ తేదీనబయలుదేరి 9 దినాలపాటు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. కార్యదర్శి శ్రీ విజయభాస్కర రెడ్డివెంట ఉంటారు- చిత్తూరు లోకసభా స్థానానికి కాంగ్రెసుఅభ్యర్థి నిర్ణయానికయి ప్రజాభిప్రాయాన్ని శ్రీ బ్రహ్మయ్య సేకరించగలరు.

శ్రీకసరాల అనంతరెడ్డి అను కాంగ్రెసు కార్యకర్తను కమ్యూనిస్టులు ఏప్రిల్ 22వ తేదీవాటి అర్ధరాత్రి హత్యచేసిన ఉదంతముపై విచారణ జరిపి పి- సి- సి- కి నివేదించడానికై కార్యదర్శి శ్రీ పి- వెంట్రావు రేపు బయలుదేరి నల్లగొండ వెళ్తున్నారు-

కొండ ప్రాంతాలకై ప్రత్యేక రాష్ట్రం

ఏర్పరచబడదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 4

అస్సాంలో ప్రత్యేక కొండ ప్రాంతాల రాష్ట్ర నిర్మాణానికి భారత ప్రభుత్వం అంగీకరించలేదని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ విస్పష్టప్రకటనచేశారు.

కొంత కాలము క్రితం కొండతెగల నాయకులు చేసిన ప్రతిపాదన పరిశీలించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆ విషయంగా 99శాతం వారిడిమాండ్ల పూర్తిచేయవచ్చునని కాని ప్రత్యేక రాష్ట్రం కొండప్రాంతాలకై ఏర్పాటు చేయడము జరుగదని చెప్పారు- కొండ తెగల మహాసభకు చెందిన స్వెల్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ కొండతెగల ప్రజల ఇబ్బందుల పరిశీలనకు తాము మరియు హోంమంత్రి సర్వదా సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.

సరిహద్దుచర్చలకై పాక్, చైనాలకు హక్కు ఏమీ లేదు

కాశ్మీర్ వ్యవహారంలో అమెరికా మద్దతుకోసం ఇదోహెచ్చరికగా పాకిస్తాన్ వేసిన ఎత్తుగడ అని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 4

పాకిస్తాన్, చైనాలమధ్య కలిసిన సరిహద్దుఅంటూ ఏదీలేదు కాబట్టి ఉభయదేశాలూ సరిహద్దుల నిర్ణయానికి సంప్రదింపులకు పూనుకొనేందుకు న్యాయసమ్మతమయిన హక్కేమీ లేదని నేడు భారతవిదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వివరించారు.

చైనాతో కాశ్మీర్ భూభాగానికి సంబంధించిన సరిహద్దుల్ని నిర్ణయించుకోడానికి పాకిస్తాన్ పూనుకోవడం సమితి తీర్మానాలనూ నియమావళిని ఉల్లంఘించడమేనని కాగా పరిస్థితులనుబట్టి ఇండియా తాను తీసుకోవలసినచర్యలను నిర్ణయించుకోడానికి ఇది హెచ్చరిస్తుందనీ భారతప్రతినిధివర్గం ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘానికి తెల్పనున్నట్లుకూడా న్యూయార్కు నుండి ఈరాత్రి వర్తమానము అందింది.

చైనాకూ తనకూ కలిసిన సరిహద్దుగా పాకిస్తాన్ పేర్కొంటున్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగానికి చెంది ఉన్నది. ఇది కారకోరం కనుమకు 75 మైళ్ళదూరము నుండి ప్రారంభమై కాశ్మీర్, సింకియాంగ్ (చైనా), ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుజంక్షన్ వరకు 330 మైళ్ళ పొడవున ఉంది.

ఈసరిహద్దు సంప్రదింపులు సాగించే హక్కు పాకిస్తాన్‌కు గాని, చైనాకు గాని లేదని 1961 జనవరిలోనే పాక్ విదేశాంగమంత్రికి భారత ప్రభుత్వం తెలిపిందట-

ఇటు చైనా తెలిపింపులు, అటు భద్రతా సంఘంలో కాశ్మీర్ చర్చల తరుణానికి ఉపయోగపడేందుకోసమే నిన్నటి కరాచీ ప్రకటన వెల్వడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. కాశ్మీర్ సమస్యపై తనకు మద్దతు నివ్వకపోతే తాను సీటో, సెంటో సభ్యరాజ్యమై ఉన్నప్పటికీ చైనాతో చేతులు కలుపుతానని పాశ్చాత్య మిత్రరాజ్యాలకు ఒక హెచ్చరిక వలె కూడా నిన్నటి ప్రకటనను పాకిస్తాన్ ఉద్దేశించి ఉండవచ్చునని భావించబడుతున్నది.

రైళ్లుఢీకొన్న ప్రమాదం: మృతులసంఖ్య 163

గాయపడినవారు 885 మంది

టోకియో, మే 4

టోకియో సమీపాన నిన్న రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో చనిపోయిన వారిసంఖ్య 163కు పెరిగిందని యీ సాయంత్రం వార్తలవల్ల తెలిసింది. గాయపడిన వారిసంఖ్య 885 ఉంది- వీరిలో చాలామందికి తీవ్రమయిన గాయాలే తగిలాయట

ధాన్యంధరలను అరికట్టేందుకు కృషి

హైద్రాబాద్, మే 4

రాష్ట్రంలో పెరిగిపోతున్న ఆహారధాన్యాల ధరల నరికట్టే ఉద్దేశంతో తాను ధాన్య వ్యాపారస్తులు, వ్యవసాయశాఖ అధికారుల సమావేశం ఒకటి ఏర్పరచి కృషి చేయదలుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తెలిపారు.

పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలో పంట అధికముగా పండినట్లు వార్తలు వచ్చాయనీ, 8 లక్షలటన్నుల ధాన్యం రాష్ట్రానికి మిగులుతున్నదనీ అయినా వ్యవసాయోత్పత్తి ఖర్చు అధిక్యంవలన ధరలు పెరుగుతున్నాయేమోనని అయన అన్నారు. 2 వేల చవుకధరల దుకాణాలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినా యేడు రూ ముందుపరానందున 851 దుకాణాలే యిప్పుడు నడుస్తున్నాయని అయన అన్నారు చిత్తూరులో వేరుసెనగ ధరలు పడిపోయినట్లు తమకు తెలుపబడిందని అయన అన్నారు గుంటూరులో 86 వేల ఎకరాలలో పండించబడుతున్న పొగాకు అమ్మకం ఇబ్బందుల నాయన ప్రస్తావించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అయకట్టు అభివృద్ధి కార్యక్రమాలతో ఒక డిప్యూటీ డైరెక్టరును విజయపురి కార్యస్థానముగా నియమించినట్లు అయన వెల్లడించారు

మద్రాసుకు పెన్నానీరు తరలించే వీలులేదు

సోమశిల ప్రాజెక్టును గురించి మద్రాసుకు ఆంధ్రప్రదేశ్ తెలివిడి

మద్రాసు, మే 4

నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టు మూడో ప్రణాళికలో చేర్చబడలేదు కాబట్టి పెన్నానది నీరు మద్రాసు నగరానికి సప్లయిచేసే సమస్య ఉత్పన్నం కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికి తెలిపింది.

నేరు మద్రాసు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు మంత్రిణి శ్రీమతి జ్యోతి వెంకటాచలం పైజవాబునిచ్చింది.

కృష్ణానదీ జలాల్ని సంపాదించడానికి మద్రాసు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీ ఈ విషయమై ఇదమిత్థముగా ఇప్పుడేమీ చెప్పజాలనని ఆమె మరో అనుబంధ ప్రశ్నకు జవాబిచ్చింది. ఇతర పొరుగు రాష్ట్రాల నుండి కూడా మద్రాసు నగరానికి నీరు తెప్పించుకోడానికి వారాలనీ, కావేరీ నీరు మద్రాసుకు సప్లయి చేయించే విధానముకూడా ఆలోచనలో ఉందనీ ఆమె చెప్పారు.

...—

విద్యానగర్ టి. ఆర్. టి. లేబర్ కాలనీలో నీళ్లకొరత

హైద్రాబాద్, మే 4

విద్యానగర్ టి. ఆర్. టి. లేబర్ కాలనీలో కార్మికులకు త్రాగే నీటి ఇబ్బంది మితిమీరిపోతున్నది. 18 వ తేదీ నాడు ఇంటింట నల్లాలు ఏర్పరచినప్పటికీ, సరిగా నీళ్లురాక కార్మికులు చాలా ఇబ్బందిపడుతున్నారు. యీ కాలనీలలో నిన్నటినుంచి నల్లాలనుంచి నీళ్లురావడం పూర్తిగా ఆగిపోయినది. రోజు ఇంజనీర్లు, వాటర్ మెకానిక్‌లు వచ్చి మరమ్మతులు చేస్తుంటేతప్ప నీళ్లు దొరకడంలేదు [ఓ. వి.]

సరిహద్దుచర్చలకై పాక్, చైనాలకు హక్కు ఏమీ లేదు

కాశ్మీర్ వ్యవహారంలో అమెరికా మద్దతుకోసం ఇదోహెచ్చరికగా పాకిస్తాన్ వేసిన ఎత్తుగడ అని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే 4

పాకిస్తాన్, చైనాలమధ్య కలిసిన సరిహద్దుఅంటూ ఏదీలేదు కాబట్టి ఉభయదేశాలూ సరిహద్దుల నిర్ణయానికి సంప్రదింపులకు పూనుకొనేందుకు న్యాయసమ్మతమయిన హక్కేమీ లేదని నేడు భారతవిదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు వివరించారు.

చైనాతో కాశ్మీర్ భూభాగానికి సంబంధించిన సరిహద్దుల్ని నిర్ణయించుకోడానికి పాకిస్తాన్ పూనుకోవడం సమితి తీర్మానాలనూ నియమావళిని ఉల్లంఘించడమేనని కాగా పరిస్థితులనుబట్టి ఇండియా తాను తీసుకోవలసినచర్యలను నిర్ణయించుకోడానికి ఇది హెచ్చరిస్తుందనీ భారతప్రతినిధివర్గం ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘానికి తెల్పనున్నట్లుకూడా న్యూయార్కు నుండి ఈరాత్రి వర్తమానము అందింది.

చైనాకూ తనకూ కలిసిన సరిహద్దుగా పాకిస్తాన్ పేర్కొంటున్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగానికి చెంది ఉన్నది. ఇది కారకోరం కనుమకు 75 మైళ్ళదూరము

సమాజాభివృద్ధి కార్యక్రమంలో యువకుల పాత్ర

రాష్ట్ర డైరెక్టర్ల సమావేశంలో శ్రీ ఎస్. కె. డే ప్రసంగం

న్యూఢిల్లీ, మే 4

సమాజాభివృద్ధి, పంచాయతీ రాజ్ సహకార శాఖ మంత్రి శ్రీ ఎస్ కె. డే యువజన కార్యక్రమానికి చెందిన రాష్ట్ర డైరెక్టర్ల వార్షిక సమావేశములో ఈమధ్య ప్రసంగిస్తూ యువకుల, మహిళల కార్యక్రమాలు, సమాజాభివృద్ధి ఉద్యమానికి బలము చేకూర్చగలవని అన్నారు.

సామర్థ్యము, సృజనాత్మకశక్తి ఈ రెండూ యువకులలో ప్రధాన లక్షణాలుగా కన్పిస్తాయని చెబుతూ శ్రీ ఎస్. కె డే సంస్థద్వారా శిక్షణ యిచ్చినంత మాత్రముచేత ఒక వ్యక్తి యువజన నాయకుడు కాగలడనే నమ్మకము లేదని అన్నారు.

శిక్షణకేంద్రాల విషయము ప్రస్తావిస్తూ ఒక్కొక్క శిక్షణ కేంద్రము చుట్టూ ఉండే అయిదు గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని తీవ్రతరము చేసే పద్ధతి మంచిదని చెప్పారు ప్రస్తుతము అటువంటి 200 శిక్షణకేంద్రాలు అట్టి కార్యక్రమాన్ని వెయ్యిగ్రామాలలో నమూనా అమలు జరుపుతున్నాయి. ఈవెయ్యి గ్రామాలలో జరిగే కార్యక్రమాల మూలముగా కలిగే అనుభవము యువజన కార్యక్రమములో కొన్ని మార్పులు చేయడానికి ఎంతో ఉపకరిస్తుంది.

యువజన కార్యక్రమములో స్వచ్ఛందసంస్థలకు ప్రధానమైన పాత్ర కలదని శ్రీ ఎస్. కె. డే అన్నారు.

భారతదేశానికి మిడుతల బెడద

ఎక్కువయ్యే సూచన

న్యూఢిల్లీ మే 4

భారతదేశములో వాయవ్యప్రాంతంలో మిడుతలబెడద ఇంకా ఎక్కువయ్యే సూచన ఉన్నదని లండన్ లోని మిడుతల నివారణ పద్ధతుల పరిశోధన కేంద్రము హెచ్చరిక చేస్తున్నది. వచ్చే రెండు నెలలో అరేబియా, కువైత్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పశ్చిమపాకిస్తాన్, వాయవ్య భారతములలో మిడుతలు ఎక్కువయ్యే సూచన కనిపిస్తున్నది. మే నుంచీ, మధ్యప్రాచ్యములో నుంచి చిన్న చిన్న గుంపులు పాకిస్తాన్, ఉత్తర భారతములకు రావచ్చు మాన్‌సూన్ ఋతువు కదా- ఇంకా ఎక్కువయితే రావచ్చు భారతదేశములో మిడుతలు.

అమ్మకమునకు

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెని లిమిటెడ్ అజమాబాద్ హైద్రాబాద్-20 వద్ద ఆఫీసు పని వేళలలో ఉ॥ 8-0 నుండి సా॥ 4-0 మధ్యన 1954 మోడల్ ల్యాండ్ రోవర్ కారును తగిన చేసుకోవచ్చును. దరఖాస్తులు సీల్డు కవరులో వుంచి పైన "ల్యాండ్ రోవర్ APO 828కు టెండర్" అఖరుతేది 9-6-1962 ఉదయం 9-0 గం॥ వరకు కంపెనీ అడ్రసుకు అందజేయవలెను. టెండరుఫ్యాక్టరీ మెయిన్ గేటువద్దగల టెండరు బాక్సులోకూడా వుంచవచ్చును.

2 వ వారము

రాజ్యం పిక్చర్స్

హరిశ్చంద్ర

(తెలుగు)

దా: లక్ష్మీరాజ్యం, గుమ్మడి ఎస్. వి. రంగారావు.

రాజమహేంద్రవరం, రేలంగి.

చిత్రా టాకీస్

సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—టి. వి. పిక్చర్స్ విడుదల

నేడు, రేపు

ఉ॥ 10-30 గం॥

ప్రత్యేక ఆటలు:

రాజనందిని

సుభాష్ టాకీస్

ముషీరాబాద్

శుభకృత్ సం॥ వైశాఖ శు॥ పాడ్యమి 7-18 వరకు తెల్ల 1 కృత్తిక వా॥ 7 24 ఉ॥ 5-14 మొ॥ 8-43 వరకు (శాలివాహన శకము: 1884) 5-5-1962 శనివారము

"వినుమంచివారి చేనైనను నితరులచేతనేని నాయెఱిగినయీ యను వొప్పదొమేలో యను నను మానము వాపుదమె మహాధర్మనిధీ."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

5 మే 1962

శని వారము

పాకిస్తాన్‌లో రక్షణలేని మైనారిటీ వర్గాలు

తూర్పు పాకిస్తాన్‌లోని రాజషాహి జిల్లాయందు హిందూ మైనారిటీ వర్గముపై యిటీవల జరిగిన దౌర్జన్యాల వివరాలను పాకిస్తాన్ సైనిక పాలకులు బయటికి పొక్కనీయలేదు. రాజషాహి హత్యాకాండలో అమాయకులు, అసహాయులుసైనహిందువులు యెందరు ప్రాణాలను కోల్పోయినారో, యెందరు యిల్లు ముంగిలి వదలిపెట్టినారో, యెందరు మానభంగాలకు గురియైనారో మనకు తెలియదు. కాని పాకిస్తాన్ పాలకులు రాజషాహిలో మతమౌఢ్యము చేతలయెత్తిన అల్లరులను అణచుటకు సైనికదళాలను పంపుటకు నిర్ణయించుట వలన పరిస్థితి యెంత తీవ్రముగానున్నదోస్పష్టమగుచున్నది. పాకిస్తాన్ లో యింకను విచ్చలవిడిగా, ఆటవిక మనస్తత్వముతో కొనసాగుచున్న యీ మత కలహాలకు కారణాలు యేమిటి, కారకులు యెవరు, యీ మత దురహంకారమును రెచ్చగొట్టుచున్న ప్రచ్ఛన్న శక్తులు యేవి యను ప్రశ్నలు ఉదయించక మానవు.

పాకిస్తాన్ నియంత ఆయూబ్ ఖాన్ గాని, పాకిస్తాన్ సైనికపాలనాధికారులు గాని, పాకిస్తాన్ ముస్లింలీగ్ నాయకులుగానితమ దేశములో సంభవించిన మతకలహాలకు భారతదేశములో జరిగిన యేదో ఒక చిన్న సంఘటనను కారణముగా చూపివేయగలరు- యిది వారికి అలవాటు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్డా జిల్లా యందు జరిగిన సంఘటనకు పరిణామమే, ప్రతిఫలమే రాజషాహి సంఘటనలని పాకిస్తాన్ పాలకులు బుకాయించినారు గూడ. ఇది యెంత హాస్యాస్పదమైన సంజాయిషీయో ప్రత్యేకముగావివరించవలసిన అగత్యము లేదు. పాకిస్తాన్‌లో ప్రతిరోజు యేదోఒకమతకలహము జరుగుచున్నది; పాకిస్తాన్ ప్రభుత్వము ప్రతిరోజు యేదోఒక పద్ధతిలో మనదేశమును కవ్వించుటకు ప్రయత్నించుచున్నది. మరి వీటన్నింటికి ప్రతీకారముగ మనదేశములో రోజుకొక సంఘటన జరుగుటలేదే? మాల్డాలో జరిగినది చాలాస్వల్పమైన సంఘటన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము, స్థానిక రాజకీయ నాయకుల సహకారముతో ప్రజాప్రతినిధులు తక్షణమే ఉద్రేకాలు పెరిగిపోకముందే పరిస్థితిని అదుపులోనికి తెచ్చినది. ఒక్క మాల్డా విషయములోనే కాదు; భారతదేశములో మైనారిటీ వర్గాల ప్రాణ, మానాలకు యేకొంచెము భంగము కలిగించెడి స్వల్ప సంఘటన తలయెత్తినా అది ప్రభుత్వము, ప్రజల జాగరూకతతో వెంటనే చక్కదిద్దబడుతుంది. శాంతి భద్రతలు నెలకొల్పబడుతవి. మనము మన దేశములో జరిగిన వాటికి పాకిస్తాన్‌ను నిందించము. మనదేశములోని మత దురహంకారులను అదుపులో పెట్టుటకే మనము చర్యలుతీసుకొనుట జరుగుతుంది. మనదేశములో సువ్యవస్థితమైన ప్రజాస్వామిక పరిపాలన మరియు పాకిస్తాన్‌లోని అరాజకత్వము, అసాంఘికశక్తుల స్వేచ్ఛా విహారము యీ సంఘటనల ద్వారానే స్పష్టమగుచున్నవి.

భారతదేశములో మైనారిటీ వర్గాలకు ప్రత్యేకించి ముస్లింలకు జాతీయ జీవనములో అపారమైన అవకాశాలున్నవి. మనది లౌకిక రాజ్యము. మనదేశ రాజ్యాంగ చట్టము ప్రకారము మైనారిటీ వర్గాలకు ప్రత్యేకమైన రక్షణలు లభించుచున్నవి. పాకిస్తాన్ లో ముస్లిం పౌరులకు లేని పౌరహక్కులు, ప్రాథమిక స్వాతంత్ర్యాలు మనదేశములోని ముస్లిం ప్రజలు అనుభవించుచున్నారు. పాకిస్తాన్‌లో మృగ్యమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మనదేశములోని ముస్లింప్రజలకు దొరుకుచున్నవి. ఇది జగత్ప్రసిద్ధమైన విషయము. ఇక పాకిస్తాన్‌లోని మైనారిటీలను అనాథులనివర్ణించవచ్చును. కొద్దిరోజుల క్రిందట యెన్నికల పేరుతో జరిగిన తతంగములో మైనారిటీ వర్గపు ప్రతినిధి మచ్చుకు ఒక్కరు గూడ యెన్నిక కాలేదు. పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాల నికృష్టస్థితికి యింతకంటె మంచి ఉదాహరణ మరొకటి యుండదు.

రెండురోజులక్రిందట ప్రధాని శ్రీ నెహ్రూలోక్ సభలో వ్యక్తీకరించినట్లు పాకిస్తాన్ వల్లించుచున్న అబద్ధాలు హిట్లర్ ప్రచారయంత్రాన్నిగూడ తలదన్నినవి. పాకిస్తాన్ భారతదేశమునకు వ్యతిరేకముగ చేయుచున్న యేవొక్క వాదనలో గూడ సంగతమైనసంగతి ఒక్కటియును లేదు. భారతదేశముతో స్నేహసంబంధాలను యేర్పరచుకొని సహజీవనము చేయవలయుననే కోర్కె పాకిస్తాన్ పాలకులకు లేదని గత పదిహేను సంవత్సరాల చరిత్ర నిరూపించుచున్నది. భారత దేశమునకు గూడ పాకిస్తాన్‌తో యేవిధముగ వ్యవహరించవలయునో చక్కగా తెలియును. పాకిస్తాన్ మిత్రరాజ్యాలు పాకిస్తాన్‌లో చెలరేగుచున్న మతకలహాలను గమనించగలవని ఆశించుచున్నాము.

హెడ్‌మాస్టర్ల అకౌంట్ పరీక్ష

హైద్రాబాద్, మే 4

1962 జనవరిలో జరిగిన ట్రైనింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినుల అకౌంట్ పరీక్షలలో యీదిగువ రిజిస్టరు నెంబర్లుగల అభ్యర్థులు ఆయా కేంద్రాలలో ఉత్తీర్ణులయ్యారు.

కాకినాడ: 6 8 14 17 21 30 33 36 38 42 47 56 69 తి

ఏలూరు: 72 83 84 90 92 93 94 95 96 97 98

మచిలీపట్నం: 105 110 111 113 123 124

గుంటూరు: 131 135 136 144 146 148 150 151 152 153 154 158 168 170 180 183 188 191 192 195 197

కడప: 209 212 221 223 225 226 229 230 236 245 246 250 254 255 258 266 269 272

147 161 నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు నిలిపి వేయబడినవి.

ఖాదీ పరిశ్రమ అభివృద్ధికి మూడు ప్రాంతీయ కమిటీలు

ఖాదీ గ్రామ పరిశ్రమల మహాసభలో ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, మే 4

గతరాత్రి ఇక్కడ ముగిసిన ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామపరిశ్రమల మహాసభ మూడురోజుల సమావేశంలో మూడు ప్రాంతీయ కమిటీల నిర్మాణానికి నిర్ణయం జరిగింది ఇవిరాష్ట్రములో ఖాదీ కార్యక్రమం ఏవిధంగా అమలు జరుగుతున్నదీ పరిశీలిస్తాయి.

ఈ మూడు కమిటీలు సర్కార్లు, రాయలసీమ తెలంగాణాలకై ఏర్పడిన సంస్థలు. ఒక్కొక్కదానిలో ఐదుగురు సభ్యులుంటారు ఈ ఐదుగురు సభ్యులలో ఖాదీ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వము, సర్వోదయ మండలి, వివిధ ఖాదీ సంఘాలకు ప్రాతినిధ్యం ఉంటుంది. ఈ కమిటీలు ఇతర అంశాలతోపాటు, ఖాదీ కమిటీలకు లభించే నిధులు, ఈసంస్థల నిర్వహణలో కలిగే నష్టాల నివారణ, వీని సమర్థమైన నిర్వహణ గూర్చి తగు సలహాలు ఇస్తాయి.

ఖాదీ గ్రామపరిశ్రమల అభివృద్ధికి పాటుపడేవారు మరియు సర్వోదయ కార్యకర్తలమధ్య సమన్వయ భావం లేదని, సర్వోదయ మరియు ఖాదీ కార్యక్రమాల అమలుకై వీరు కలసి పని చేయాలని ఈ మహాసభ సూచించింది.

ప్రతి సర్వోదయకార్యకర్త శాంతి సైనికునిగా భావించి స్వదేశీ వస్తువులనే వాడాలని ఈ మహాసభ సూచించింది.

ఓరియంటల్ హైస్కూలు వార్షికోత్సవము

కొవ్వూరులో

కొవ్వూరు, మే 4

కొవ్వూరులోని శ్రీ మావులేటి సోమరాజు సంస్కృతోన్నత పాఠశాల వార్షికోత్సవము ఏప్రిల్ 30వ తేదీన అర్హవిద్యాభూషణ బిటావల్లభుల పురుషోత్తము అధ్యక్షతన జరిగెను. సంస్థ ప్రధానోపాధ్యాయులు శ్రీ రెంటాల సుబ్రహ్మణ్యము వార్షిక నివేదికను చదివిరి శ్రీ మానాప్రగడ శ్రీరాములు, శ్రీ సత్తిరాజు రామారావు, శ్రీ వేమూరి వెంకట రామశర్మ అష్టావధాని రావూరి వెంకటేశ్వర్లు ప్రసంగించిరి. బాలబాలికలు పద్యపఠనము గావించిరి. పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి శ్రీ మానాప్రగడ శ్రీరాములు బహుమతి ప్రదానము గావించిరి.

విద్యార్థులు సతీ సక్కుబాయి, పద్మవ్యూహ నాటకములను ప్రదర్శించిరి.

వరంగల్ మున్సిపల్ ఉపయెన్నికలు

శ్రీయుతులు పురుషోత్తం కుతుబుద్దీన్‌ల గెలుపు

వరంగల్, మే 4

వరంగల్ మున్సిపాలిటీకి చెందిన 2 వార్డులకు జరిగిన ఉప యెన్నికల్లో శ్రీ పురుషోత్తం, శ్రీ కుతుబుద్దీన్‌లు మున్సిపల్ కౌన్సిల్‌కు ఎన్నికైనారు.

మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగా వున్న శ్రీయుతులు కోటేశ్వరరావు, మనోహన్‌సింగ్ మృతిచెందుటవల్ల యీ రెండు వార్డులలోను ఖాళీ లేర్పడ్డాయి. వరంగల్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సంఖ్య 84.

ఢాకా అల్లరులలో అరెస్టు చేయబడిన విద్యార్థులు

పాక్ అధ్యక్షునిచే క్షమింపు

ఢాకా, మే 4

ఈమధ్య ఢాకాలో జరిగిన విద్యార్థుల ఆందోళనలో మార్షల్ లా నిబంధనల క్రింద అరెస్టు చేయబడిన విద్యార్థులందరిని ప్రధాన మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ ప్రెసిడెంట్ ఆయూబ్ ఖాన్ క్షమించివేసినట్లు అధికారికంగా ప్రకటింపబడింది

తూర్పు పాకిస్తాన్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ మేజర్ జనరల్ ఖాజాఖైరుద్దీన్ సిఫారసుపై పాక్ అధ్యక్షులు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

గోవాకుకోయ్నాప్రాజెక్టు నుండి విద్యుచ్ఛక్తి

పాణజీమ్, మే 4

గోవా పారిశ్రామికాభివృద్ధికై ఒక సంవత్సరములోగా మహారాష్ట్రలోని కోయ్నాప్రాజెక్టునుండి మూడు వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదు. నేషనల్ ప్లానింగ్ కమిషన్‌కు పరిశ్రమల సలహాదారు ఎన్. సి. శ్రీ వాత్సవ ఈవిషయాన్ని తెలిపారు.

1960 కంపెనీల సవరణ చట్టము

కొన్నిగమనార్హమైన అంశాలు

హైద్రాబాద్, మే 4

1960 సంవత్సరము కంపెనీల సవరణ చట్టము డిసెంబరు 1960 నుండి అమలు పర్చినపుడు చట్టములోని ముఖ్య సవరణలు వాటిని పూర్తిగా అమలు పర్చవలసిన అవసరమును పత్రికల ద్వారానూ, చాంబరు ఆఫ్ కామర్సులకు సర్క్యులర్ల ద్వారానూ కంపెనీలు వారి మేనేజ్‌మెంట్లు సలహా ఇవ్వబడినవి. వారి చట్టప్రకారము పంపవలసిన రిటరన్లు కంపెనీల రిజిస్ట్రారు వారికి సకాలములో పంపనిచో కట్టవలసి వచ్చు అదనపు ఫీజును గురించి గూడ సూచింపబడినది అట్లు తగు సలహా యిచ్చినప్పటికీ కంపెనీలవద్దనుండి వ్యక్తులవద్దనుండి సకాలములో రిటరన్లు పంపక పోవుటతో అదనపు ఫీజు కట్టవలసి వచ్చుచున్నదని ఫిర్యాదులు చేస్తున్నట్లు అగుపడుచున్నది. ఈ సందర్భములో చట్టసవరణలవలన కంపెనీలు ప్యాసుచేయు కొన్ని రిజల్యూషన్లు పంపవలసినదిగా చెప్పు సెక్షన్ 192 (4) (సి సి) ను, కంపెనీలు, వారి డైరెక్టర్ల దృష్టికి ప్రత్యేకంగా తీసుకు రావడమైనది సెక్షను 166 ప్రకారం సాలుసరి జనరల్ మీటింగులు, ఆడిటు కాబడిన లెక్కలు మీటింగులో పెట్టుట బ్యాలన్సు షీటు కాపీలు సాలుసరి రిటరను, మీటింగు జరిగిన 42 రోజులలో పంపుటట్లుగా కంపెలు శ్రద్ధతీసుకొనవలసియున్నది. సాలుసరి జనరలు మీటింగు సకాలములో పెట్టని చో అలస్యమునకు కట్టవలసివచ్చు అదనపు ఫీజు చట్ట ప్రకారము మీటింగుపెట్టి రిటరన్లు పంపవలసి యుండవలసిన తేదీ నుండి లెక్కింపబడును. సెక్షన్ 214 266, 271 క్రింద సకాలములో రిజిస్ట్రారు వారికి పంపవలసిన రిటరన్లు డైరెక్టర్ల దృష్టికి తీసుకురావడమైనది మరియు డైరెక్టర్లు 805 సెక్షనులో నమోదు పరచినట్లు ఇతరకంపెనీలలో వారి నియామకమును గురించిన సమాచారము కంపెనీలకు తెలియ చేయవలసి యున్నది డైరెక్టర్ల నియామకము పదవీ విరమణలు మొదలగు చిన్నమార్పులు ప్రతి సంవత్సరము జనవరి 28లోగా కంపెనీల రిజిస్ట్రారు వారికి తెలియ పరచవచ్చును. అదనపు ఫీజు కట్టనవసరము లేకుండా చేసుకొనవలెనన్న కంపెనీల రిజిస్ట్రారు వారికి సకాలములో రిటరన్లు పంపవలసి యున్నదని మరియొక పారి ఇందులో సంబంధముగల వారి దృష్టికి తీసుకురావడమైనది రిటరన్లు పంపుటలో ఆలస్యమున్న ఎడల మామూలు ఫీజుకు పదిరెట్లవరకు అదనపు ఫీజు విధింపవచ్చునని 611 2సెక్షనులో చట్టము సూచించుచున్నది. ముఖ్యముగా చట్టము తెలియక పదిలి వేయబడినదన్న వ్యక్తిగత ఆరోపణలతో సడలింపు చేయుట కేంద్ర ప్రభుత్వము వారికి వీలుపడదు.

ప్రభుత్వ కాంపౌండర్ల పరీక్షలు

హైద్రాబాద్, మే 4

హైద్రాబాదు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో 1962 మార్చి-ఏప్రిల్ నెలలలో జరిగిన ప్రభుత్వ కాంపౌండర్ల పరీక్షలలో యీ క్రింది నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

1 నుంచి 8 12 14 నుంచి 17 19.

పోర్చుగీసు డిటెన్యూలు

కరాచికి మూడవజట్టు

పాంజిమ్, మే 4

డాబోలిమ్ విమానాశ్రయంనుండి కరాచికి 86 పోర్చుగీసు డిటెన్యూల మూడవజట్టు నిన్న పంపబడింది వీరిని కలుపుకొని ఇప్పటివరకు పంపబడిన వారి సంఖ్య 236.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షత

పోటీచేయ సిలోన్ ప్రతినిధి నిర్ణయం

న్యూయార్క్, మే 4

సమితిలోని సిలోన్ స్థిర ప్రతినిధి ప్రొఫెసర్ జి పి. మాలాలా సెకరజనరల్ అసెంబ్లీ వచ్చే సమావేశానికి అధ్యక్షతకు పోటీచేయ నున్నారు.

తన అభ్యర్థిత్వాన్ని బలపరచవలసినదిగా అన్ని దేశాలప్రతినిధులతో కోరు.

అఖిల భారత వార్తాపత్రికా సంపాదకుల మహాసభ స్థాయీ సంఘ సభ్యులు మే 1న నాగార్జున సాగర్ డాం నిర్మాణ స్థలాన్ని సందర్శించారు.

రాష్ట్రంలో పంటలపరిస్థితి

పొగాకు జొన్న పంట అంచనాలు

హైద్రాబాద్, మే 4

ఆంధ్రప్రదేశ్‌లో 1962 ఫిబ్రవరి నెలాఖరువరకు మొత్తం 3 88 500 ఎకరాలలో పొగాకు వేయబడింది గతసంవత్సరంఇదేకాలానికి 3 83 40 ఎకరాలలో పొగాకు పంట సాగు అయింది. 1960-61 సంవత్సరంలో అఖరయ్యే 5 పండ్ల కాలానికి సగటున 8-0 400 ఎకరాల్లో పొగాకు పంట సాగైంది. అంటే యీ సంవత్సరం పొగాకు పంట సాగైన ప్రాంతం నూటికి ఒకవంతు పెరిగింది. సగటున పరిస్థితి గమనించినట్లయితే నూటికి 3 వంతులు తగ్గింది.

పశ్చిమగోదావరి, నెల్లూరు కడప, చిత్తూరు, నిజామాబాదు. అదిలాబాదు జిల్లాలలో గతసంవత్సరం యీసంవత్సరం సాగుఅయిన ప్రాంతాలలో తేడా పశ్చిమ లేదనీ కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం హైద్రాబాదు, నల్లగొండ, వరంగలు, కరీంనగరం జిల్లాలలో ఎక్కువ భూమిలో పొగాకు వేయబడిందని అంచనాలవల్ల తెలుస్తున్నది. మిగిలిన జిల్లాలలో సాగైన భూమి తక్కువ. తూర్పుగోదావరి పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరుజిల్లాలలో ఇది ముఖ్యమైనంత ఈ జిల్లాలలో ప్రస్తుతం సాగయ్యే మొత్తంభూమిలో నూటికి సుమారు 81వంతులు పొగాకు వెయబడుతుంది.

తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క ఏజెన్సీ ప్రాంతంలో తప్ప మిగిలిన చోట్లలో యీపంటపరిస్థితి తృప్తికరముగా ఉన్నట్లు తెలుస్తున్నది కర్రాచలంలోని ఏజెన్సీ ప్రాంతంలో తెగులు, గొంగళిపురుగులవల్ల పొగాకు పంట దెబ్బతిన్నది. కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాలలో అధికవర్షాలవల్ల పొగాకు విత్తనాలు వేయడం. మొక్కలు నాటడం మున్నగు పనులకు కొంత ప్రతిబంధకం కల్గింది. కర్నూలుజిల్లా ఆలూరు కాలూకాలో కూడా పంట కొంత వరకు దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

వాడులోనున్న పద్ధతి ప్రకారం పంట దిగుబడి అంచనా వేస్తే ప్రస్తుత కాలానికు 117900 టన్నులు పొగాకు ఉత్పత్తి అయిందని తెలుస్తున్నది. గత సంవత్సరం ఇదేకాలానికి 1 22 0 టన్నుల పొగాకు ఉత్పత్తి అయింది 960-61 సంవత్సరంతో అఖరయ్యే ఐదేండ్ల కాలానికి పంటను అంచనా వేయగా సగటున 118800 టన్నుల పొగాకు ఉత్పత్తి అయింది అంటే సాలుసరి పంట 16 శాతం, సగటు 4శాతం పెరిగిందన్నమాట.

జొన్న పంట

1961-62 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో జొన్నపంటను 60,70,6 0 ఎకరాలలోవేసినట్టుఅంచనా అంతకు ముందుసంవత్సరం 69 68 80) ఎకరాలలో వేశారు గత ఐదేళ్ళనుంచి సగటున జొన్నపంటను 69 81 810 ఎకరాలలో వేశారు. దీన్నిబట్టి అంతకు ముందుసంవత్సరంకన్నా 61-62 సంవత్సరంలో పంటలో రెండు శాతం పెరిగిందనీ ఐదేళ్ళ సగటు పంటలో వాలుగుశాతం తగ్గిందని తెలుస్తున్నది.

కర్నూలు, చిత్తూరు హైద్రాబాదు ప్రాంతాలలో పంట గత సంవత్సరంలాగానే ఉంది కాని విశాఖపట్నం, అనంతపురం, కడప, వరంగల్ ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో కొంచెం తగ్గింది.

శ్రీకాకుళం, విశాఖపట్నం. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. చిత్తూరు జిల్లాలో తప్ప జొన్నపంట ఆంధ్రప్రదేశ్ అంతటా ముఖ్యమైంది.

విశాఖపట్నం, అనంతపురం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాలలోని ప్రాంతాలలో అనావృష్టివల్ల ప్రారంభపుపంటదెబ్బతిన్నది రాష్ట్రంలోని కొన్నిప్రాంతాలలో వర్షం సమతలంలో పడనందున వ్యవసాయపు పనులకు ఆటంకం కలిగింది. వర్షాలు లేక అనంతపురంలో పంటలు ఖరీఫ్ కాలములో దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది. కృష్ణాజిల్లాలో అధికంగా వర్షాలు పడినందున పదిరోజుల తర్వాత కోతలు కోయబడడంతో పంట నష్టంఅయింది.

రాబి జొన్న పరిస్థితి తృప్తికరంగానే ఉన్నట్లు తెలుస్తున్నది.

విశాఖపట్టణం జిల్లాలో సహాయక చర్యలు

హైద్రాబాదు, మే 4

విశాఖపట్నం జిల్లాలో అనావృష్టికి గురి అయిన 470 గ్రామాలకు 1871 ఫసలీ తరీఫ్ శిస్తు, నీటి తీరువ రేటు విషయమై యీదిగువ పేర్కొనబడిన విధంగా ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది

1 పంట దిగుబడి రూపాయలో నాలుగు అణాలు అంతకన్నా తక్కువ ఉన్న చోట్లలో పూర్తి రెమిషను.

2 పంట దిగుబడి రూపాయలో 4 అణాలకు మించి 8 అణాలకులోపుగా ఉన్న చోట్లలో సగం రెమిషన్

ఈ రెమిషన్ మాగాణి భూములన్నిటికీ అంటే, చెరుకు, ఇతర తోటలు మున్నగునవి సాగుఅవుతున్న ఒక పంట పండేమాగాణి. రెండు పంటలు పండే మాగాణి భూములకు వర్తిస్తుంది. వరిసాగు అయ్యే మెట్ట భూములు, రైత్వారీ భూములు, మినూ ఇనాము భూములలో పండే ఇతర పంటల నీటి తీరువ రేటుకు కూడా ఈ రెమిషను వర్తిస్తుంది.

ఇప్పుడు తరీఫ్ శిస్తు లేక నీటితీరువ రేటుకు రెమిషన్ మంజూరైన భూముల విషయంలో 1871 ఫసలీలో వసూలు కావలసిన ఖరీఫ్ శిస్తు బకాయాలు, అప్పుల బకాయాల గడువును 1962 నవంబరు నెలాఖరువరకు పొడిగించాలని ప్రభుత్వం ఆదేశించింది.

కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు

న్యూఢిల్లీ, మే 4

కేంద్ర ఫిలింసెన్సారు బోర్డు విధానాలు నిర్ణయించే సంఘం కాదు సలహా మండలుల సభ్యులతో ఏర్పడిన సంఘాలు ఫిల్ములను సెన్సారుచేస్తాయి నిన్న లోకసభలో శ్రీ రఘునాథ్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ కేంద్ర సమాచార రేడియో శాఖ మంత్రి డాక్టర్ కె జె బాబాదా గోపాల రెడ్డి పై విషయం తెలియచేశారు

బాంబాయిలోని సలహా మండలిలోని 28 మంది సభ్యులలోను 16 మందికి హిందీ బాగా వచ్చునని కూడా ఆయన చెప్పారు.

ట్రేడు యూనియన్‌ల నమోదు

హైద్రాబాద్, మే 4

హైద్రాబాదు లక్డీకాపూల్‌లోని ఆంధ్రప్రదేశ్ ముస్లిం పబ్లిక్ బోర్డు ఉద్యోగుల సంఘాన్ని ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద నమోదు చేశారు శ్రీ దావూద్ ఖాన్, మహమ్మద్ అబ్దుల్ అజీజ్‌ఖాన్ దానికి వరుసగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వుంటారు.

హైద్రాబాదు వారాయణగూడాలో భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యాలయంలోని ఆంధ్రజనత ట్రస్టు ముద్రణాలయోద్యోగుల సంఘాన్ని కూడా నమోదు చేశారు. శ్రీ జి సంజీవరెడ్డి శ్రీ కె సీతారామసింగ్ దానికి వరుసగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తారు.

హైద్రాబాదు కొత్త మలక్ పేట లోవున్న రజిస్ట్రేషన్, స్టాంపులశాఖ రోజువారీ కార్మికుల సంఘాన్ని కూడా ట్రేడ్‌యూనియన్‌ల చట్టం క్రింద నమోదు చేశారు. ఈ సంఘానికి అధ్యక్షులు శ్రీ సాజుద్దీన్. ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ అబ్దుల్

పంటల కోతల ప్రయోగాల ప్రాథమిక ఫలితాలమీద ఆధారపడిన ప్రస్తుత సంవత్సరపు ఉత్పత్తి అంచనా 18 18,600 టన్నులు ఐతే అంతకు ముందుసంవత్సరం, గతఐదేళ్ళ ఉత్పత్తి వరుసగా 12,72 600 టన్నులు 12 69 400 టన్నులు కావడంతో అంతకు ముందు రెండేళ్ళకన్నా వాలుగు శాతం పెరిగింది.

గుంటూరు, హైద్రాబాదు, మెదక్, నల్లగొండ అదిలాబాద్‌లలో ప్రస్తుత సంవత్సరంలో ఉత్పత్తి గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే చాలా తగ్గవచ్చునితెలుస్తుంది ఇందుకు కారణం పురుగులు మొదలైనవి పంటను తినడం, అకాల వర్షాలు, పరిపడని శీతోష్ణ స్థితి.

బోధన్‌లో మే దినోత్సవం

నిజామాబాదు, మే 4

బోధన్ నిజాం సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు యీనెల 1న మే దినోత్సవము ఘనముగా జరిపారు ఈ ఉత్సవము సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ ఆధ్వర్యాన నిర్వహించబడినది. ఉదయము మజ్‌దూర్ సభ కార్యాలయం వద్ద వృద్ధకార్మికులనిచే యూనియన్ పతాక మెగురవేయబడినది ఫ్యాక్టరీకి చెందిన వివిధశాఖవద్ద జండా ప్రతిష్ఠాపనలు జరిగాయి. ఈ సందర్భములో ఎన్. ఎస్. ఎఫ్. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బహూకరించబడినవి.

సాయంత్రం నిర్వహించబడ్డ వివిధ రోటీల కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన బాలబాలికలకు మజ్‌దూర్ సభ ఉపాధ్యక్షులు శ్రీ బి. నరసింహారావు బహుమతి ప్రదానము చేశారు. బహుమతి ప్రదాన సభలో శ్రీయుతులు ఎస్. బి గిరి, బి. జి. నరసింగరావు. పాల్. కె ఆస్టిన్, ఆర్. సి. శాలికెర్, కె కోటేశ్వరరావు ఉపన్యసించారు. అనంతరం సాంస్కృతిక నాటక ప్రదర్శనాలు జరిగాయి.

బదరీనాథ్ వెళ్లేరోడ్డు

సంవత్సరంలోగా

అభివృద్ధి పరచబడుతుందని వెల్లడి

న్యూఢిల్లీ, మే 4

బదరీనాథ్‌కు వెళ్ళే యాత్రికులకు ప్రయాణము ప్రమాదరహితముగా ఉండేందుకు సంవత్సరములోగా బదరీనాథ్‌రోడ్డు బాగుచేయబడుతుందని రక్షణశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడులోకసభలో తెలిపారు.

ప్లాను ప్రకారము ఈరోడ్డు అభివృద్ధి పరచబడుతున్నదని వీరు ఎం. ఎల్. ద్వివేదిప్రశ్న వేయగా తెలిపారు.

సింగరేణి కాలరీస్ వర్కర్ల అరెస్టు

కొత్తగూడెం, మే 4

సింగరేణి కాలరీస్

పాసినకాళ్ల బాధనుంచి త్వరగా బయటపడండి

కాలిపేళ్లమధ్య వగిలినచోట్ల అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింటుమెంటును రాసి బాగుపడ్డ త్వరగా పూర్తిగా పోగొట్టుకోండి. తడిగా సూక్ష్మజీవులతో వుండే నేలమీద పరగడంవల్ల కాళ్లపగుళ్లు అయి మీకు తరచుగా కష్టపుస్తుంటే, ఆయింటుమెంటు నేలమీద నడిచేముందు మీ కాళ్లకు అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటు రాసుకోండి. అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింటుమెంటు డబ్బా ఒకటి ఎప్పుడూ యింట్లో వుంచుకోండి. అది రాయ రకూ గట్టి దుమ్ములకుకూడా పనికివస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ వారి

డెర్మల్ ఆయింట్‌మంట్

అమృతాంజన్ లిమిటెడ్ 14/15, అప్పర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా-6
కొలంబో-1, కరాచీ-1, న్యూఢిల్లీ-1

జమ్మివారి **లివర్‌కూర్** పిల్లల లివర్, స్లీప్‌లెస్ వ్యాధులకు

ప్రతినెల సంప్రదించండి:-

స్థలము	తేది	సమయం	అడ్రసు
సికింద్రాబాద్	8 తేది:	(ఉ॥ 9 నుండి 12)	తాజ్‌మహాల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైద్రాబాద్	9 తేది:	(ఉ॥ 9 నుండి 12)	న్యూ తాజ్ మహల్ హోటల్ - రెసిడెన్సీ రోడ్
తెనాలి	12 తేది:	(ఉ॥ 9 నుండి 11)	కన్యకాపరమేశ్వరి సత్రం
చీరాల	13 తేది:	(సా॥ 3 నుండి 5)	రాజ్ మహల్ లాడ్జి (రైల్వే స్టేషన్ వద్ద)
గుంటూరు	14 తేది:	(ఉ॥ 9 నుండి 12)	మెడికల్ స్టోర్స్ కొత్తపేట.

బ్రాంచి:
ఓరుగంటి వారివీధి విజయనగరం — జమ్మివెంకటరమణయ్య & సన్స్ హిందీవీధి గాంధినగర్, (P. O.) విజయవాడ-3

నోటీసు

సంద్యాల డి॥ మున్సిఫ్ కోర్టులో

Os 95/57 EA 312/62 in EP 94/61

యెద్దుల పెద్ద మద్దులేటిరెడ్డి ... వాది
Vs
దొడ్డి నరసింహులు వగైరా ... ప్రతివాదులు

పై నెంబరులో 2వ ప్రతివాది అయిన దొడ్డి చిన్న నరసింహులుకు సేల్ నోటీసును ఎన్నిసారులు పంపినప్పటికీ తీసుకోనకుండా వున్నందున పునఃసేల్ నోటీసుకుగాను 6-6-62 తేదికి వాయిదా చేయబడినది. గమక నదరు వాయిదానాడు పై కోర్టులో ఉదయం 11 గంటలకు హాజరై 2వ ప్రతివాది తనకేమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల అతని పరోక్షమందు పై అర్జీని తీర్మానించబడును అని తెలియజేయబడినది.

కె. శేషాచలం
సంద్యాల — వాది తరపున క్లర్క్

నోటీసు

ఇందుమూలమున నా అల్లుడగు కమ్మరి విఠల్ S/o కమ్మరి కిష్టయ్యకు తెలియచేయునదేమనగా నా కూతురుని నీ భార్యయగు చి॥ పద్మమ్మకు కుష్ఠువ్యాధి కలదని నేరారోపణచేసి మరో వివాహము చేసికొనదలచినట్లు తెలిసినది నా కూతురుకు కుష్ఠువ్యాధి ఉన్నట్లు డాక్టర్ ద్వారా నిర్ధారణచేసి నిజమైనయెడల రెండవ వివాహము చేసికొనవచ్చును లేనియెడల నా కూతురుకు జరుగు అన్యాయమునకు పిల్లనిచ్చినవారును చేసుకున్నవారును నా కూతురుకు మరియు నా కగు నష్టమునకును కూడ బాధ్యులగుదురని హెచ్చరిస్తున్నాను. నా కగు అన్యాయమును నిజామాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ సోదరుల దృష్టికి కూడ తెచ్చుచు ఇట్టి అన్యాయము జరుగకుండ చేయవలెనని కోరుచున్నాను.

ఇట్లు
వడ్లనర్సములు
నివాసము గాంధారి తా॥ ఎల్లారెడ్డి,
జిల్లా నిజామాబాద్.

కావలెను

లో ఆపరేటివ్ ప్రెస్ లిమిటెడ్ ఇంటి నెం. 5-9-299 గన్‌ఫౌండ్రి హైద్రాబాద్ ఆంధ్రప్రదేశ్ ప్రెస్‌లో కంపాజిటర్లు మిషన్ మైండర్లు, ప్రూఫ్‌రీడర్ల అప్రెంటిస్‌షిప్ కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్ కాలములో 6 మాసములవరకు మంచి స్టయిఫండ్ చెల్లించి, బాగాశిక్షణపొంది ఎన్నికైన తరువాత కరువుభత్యముతో మామూలు సర్వీసులో కి తీసికోబడును అప్రెంటిస్‌షిప్‌లో చేరుటకు పూర్వము అభ్యర్థులు తమ శిక్షణకాలము పూర్తయిన తరువాత ప్రెస్‌లో కనీసము 8 సంవత్సరములు పనిచేయుటకు సిద్ధపడి వుండవలెను అట్టి అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతములో గల మా ప్రెస్ బ్రాంచీలలో పోస్టు చేయబడవచ్చును.

వయస్సు, విద్యాయోగ్యతలు, పూర్తి అడ్రసుతో దరఖాస్తులు దిగువవారికి 15-5-1962 లోపు అందజేయవలెను.

(సం) వి. ఎస్. మూర్తి,
మేనేజర్.

వంగనపల్లి పంచాయతీ ఫర్ ప్రారంభోత్సవం

జిల్లా కలెక్టర్ చే

నల్లగొండ మే 4

ఆలేరు పంచాయతీ సమితికి చెందిన వంగనపల్లిలో ప్రజల విరాళముతో నిర్మించబడ్డ పంచాయతీఫర్‌కు నల్లగొండ జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ యిటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించి స్వయం సహాయశక్తితో అభివృద్ధికి సంబంధించిన పథకాలను అమలు జరుపుకొనుటకు పూనుకోవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రామంలో ప్రజల ఖర్చుతో ఖరీదు చేయబడ్డ కమ్యూనిటీ రేడియో పెట్టుకు కలెక్టర్ చే ప్రారంభోత్సవం చేయబడినది. కలెక్టర్ ప్రసంగం తర్వాత పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె. చెన్నారెడ్డి ఉపన్యసించారు.

స్వయం సహాయతా కార్యక్రమోద్యమం

అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల ప్రజల దృష్టిని కేంద్రీకరించవలయుటకై నల్లగొండ జిల్లా ఆలేరు పంచాయతీసమితి ప్రాంతాలలో స్వయం సహాయతా కార్యక్రమోద్యమం ప్రారంభించబడినది.

ఈపథకం బహదూర్‌పేట, వంగనపల్లి మిర్యాలగూడా ప్రాంతాలలో అమలు జరుపబడినది. దీని దృష్ట్యా యీ గ్రామాలలో నివసించేవారు స్వయంశక్తితో తమ ప్రాంతాలకు చెందిన రోడ్లను మరమ్మతులు చేశారు అదేవిధంగా వారు సోకేజిపిట్లను నిర్మించుకొన్నారు. మిర్యాలగూడా గ్రామంలో 90 కుటుంబాలు యీ కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నాయి. 350 బండ్లతో మట్టి తోలుకు వచ్చి దాన్తో మట్టి (కచ్చా) రోడ్లను గ్రామంలో నిర్మించుకొన్నారు. మురుగు కాలువలను బాగుచేసి గ్రామములోచక్కని పారిశుద్ధ్యపుచేర్పాట్లు చేసుకోవటం జరిగింది. ఆలేరు పంచాయతీ సమితికి చెందిన అభివృద్ధి శాఖ నిల్చింది యీ కార్యక్రమానికి దోహదము చేసింది.

.....

ముషీరాబాదు హత్యకేసు

సెషన్సుకు బదిలీ

హైదరాబాదు, మే 4

ముషీరాబాదుకు చెందిన పోచమ్మ హత్యకేసులో ముద్దాయిగా పేర్కొనబడిన కె పోచయ్యఅనేవానిని నగరపు మేజస్ట్రేట్ శ్రీ బి. రామచారాయణ రెడ్డి విచారించి కేసును సెషన్సు కోర్టుకు పంపారు.

1932 జనవరి 25న పోచమ్మ ఇంటిలో నిందితుడు ప్రవేశించి అసభ్యముగా హింసించాడని ఆమె శక్తికొలది స్వీయరక్షణకయి ప్రయత్నించిందని ప్రాసిక్యూషన్ కథనము.

పోచయ్య యీ సంఘర్షణదృష్ట్యా రెచ్చిపోయి పంపుగొట్టంతో పోచమ్మ తలపై బలముగా కొట్టి ఆమెదుస్తులపై కిరసనాయిల్ పోసి నిప్పుఅంటించి అక్కడినుంచి పరారయ్యాడని ప్రాసిక్యూషనులో పేర్కొనబడినది. మంటల బాధ తాళలేక పోచమ్మ పెట్టిన కేకలకు యిరుగుపొరుగువారు ఆమెకు సహాయము చేయవచ్చారని మంటల వల్ల కలిగిన గాయాలకు వైద్యచికిత్స జరిగేలోపలే ఆమెమృత్యువుకు అహుతయిందని ప్రాసిక్యూషన్‌లో చెప్పబడినది.

శ్రీ ఆర్. ఎస్. జరీవాలా ప్రాసిక్యూషన్ నడిపారు.

పాత హైదరాబాదులో దొంగ అరెస్టు

పాత హైదరాబాదు నగరములో పట్టబడగలు 2 చోరీలు జరగడానికి కారణభూతుడుగా పేర్కొనబడ్డ యూసఫుద్దీన్ అనే వానిని 8 రోజుల పాటు పోలీసుకస్టడీలో వుంచవలసిందని నగర 8వ మేజస్ట్రేట్ శ్రీమతి దయాదేవి నిన్న ఆదేశించారు యూసఫుద్దీన్ ప్రైవేటుగా ఇంతకుముందు కత్తి చూపించి అక్కడివారిని భయభ్రాంతులను చేసేవాడని వానిపై ఆరోపించబడినది. ఈ కేసు సందర్భములో పోలీసు దర్యాప్తు సాగుతోంది.

.....

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

కాంగ్రెస్ అధ్యక్షునితో బూర్గుల భేటి

హైద్రాబాదు, మే 4

మధ్యప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసులో తలెత్తిన అంతఃకలహాలను పరిశీలించి నివేదిక నందచేయవలసిందని ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డా॥ బూర్గుల రామకృష్ణరావును కాంగ్రెసు అధిష్ఠానవర్గం కోరింది. డా॥ బి. రామకృష్ణరావు ఢిల్లీనుంచి హైద్రాబాదుకు తిరిగివచ్చి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డితో మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలను గురించి సంప్రదించారు.

రాయలసీమ భారతసేవకసమాజ్ కార్యకర్తల సమ్మేళనం

హిందూపూర్‌లో మే 24 నుండి 26 వరకు

హిందూపూర్, మే 4

భారత్ సేవక్ సమాజ్ సంస్థ యొక్క కార్యక్రమమును సమీక్షించి భావి కార్యక్రమమును రూపొందించుటకుగాను ఈనెల 24 నుండి 26 వరకు అనంతపురంజిల్లాలోని హిందూపురంలో రాయలసీమ భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశములు ఏర్పాటు చేయబడినవి.

అఖిల భారత లోక కార్యశాఖ కార్యదర్శి శ్రీ చక్రధారీశరణ్వాల్, మైసూరుస్వీకరుసు, రాష్ట్ర సమాజ కన్వీనరుమానగు శ్రీ వైకుంఠబాలిగ, తెలంగాణా సమాజ వ్యవస్థాపకులు శ్రీ మందుముల నరసింగరావు జిల్లా కార్యకర్తలు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, శ్రీ వై ఆదినారాయణ రెడ్డి శ్రీ రామసుబ్బారెడ్డి, శ్రీ పి రాజగోపాలనాయుడు, శ్రీ శ్రీనివాసులు నాయుడు, శ్రీ పి హనుమంతప్ప పరాక్రమజిల్లాల కన్వీనరు శ్రీ శాశాని వెంకటరత్నం, శిబిరముల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎస్ యాగంటి, శ్రీ సి లక్ష్మణరావు, తదితర అనేకమంది ప్రముఖులు చర్చలలో పాల్గొనెదరు. రాయలసీమకన్వీనరు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు చర్చలను నడిపెదరు.

రాష్ట్రములోని భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తలేగాకుండా, ఇతర సాంఘిక సేవా సంస్థల ప్రతినిధులు, నిర్మాణ కార్యకర్తలు కూడా ఈ సమావేశమునకు డెలిగేట్లుగా ఆహ్వానించబడినారు.

హిందూపురం ఆహ్వాన సంఘము వారిచే డెలిగేట్లందరికి ఉచిత భోజన నివాస సదుపాయములు ఏర్పాటు చేయబడినవి.

జిల్లాకన్వీనర్లు తమతమ తాలూకాల్లాకు కన్వీనర్లను సంప్రదించి ప్రతి జిల్లానుండి ముప్పదిమంది డెలిగేట్లను ఎంచుకొని పంపవలయునని మనవి.

హైద్రాబాద్ నగరంలో చేపల అమ్మకం

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి జరుగుతున్న కృషి

హైద్రాబాద్, మే 4

నగరంలోని ప్రజలకు చేపలు అమ్మడానికి మత్స్యశాఖతప్ప ఏ ఇతర రాష్ట్ర మత్స్యశాఖ లేదు. 1961-62 సంవత్సరంలో 90,830 పౌనుల చేపలను హైద్రాబాదు ప్రజలకు విక్రయించారు. అంతకుముందు సంవత్సరం 32,845.60 పౌనుల చేపలనుమాత్రమే విక్రయించారు.

నగరంలో సముద్రపు చేపల దిగుమతిని అధికంచేయడానికై మత్స్యశాఖ విశాఖపట్నం నుంచి హైద్రాబాదుకు ఒక రెఫ్రిజిరేషన్ రైలుపెట్టెను నడుపుతున్నది. అదే యీ విషయమై ఇంకా రైల్వేశాఖతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి రెండు వందల బోట్లకు యంత్రాలనమర్చడానికి, చేపలవేటనధికం చేయడానికి వలసినన్ని వలలకు సింథటిక్ ట్రైన్ దారాన్ని సరఫరా చేయడానికి తృతీయ పరిణామశీలతీర్మానించారు. ఈ సందర్భంలో చిలైనన్ని ఎక్కువ డీసెల్ ఇంజన్లను, సింథటిక్ త్రాళ్లను దిగుమతి చేసుకోడానికి మత్స్యశాఖ తగినకృషి చేస్తున్నది.

శీతలచేపలను అమెరికాకు రవాణా చేసే విషయంలో ఒక స్థాయి వేట సంస్థ ప్రయోగాత్మకంగా ఎగుమతి చేస్తున్నది. అంటే కొంతిన చేపలనన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేస్తారని దీనిఅర్థం కాదు. విదేశాలలో ఏవో కొన్ని రకాల చేపలకు మాత్రమే గిరాకీ ఉంది. విదేశీమార్కెట్‌లో గిరాకీ లేని చేపలను స్వదేశంలోనే విక్రయిస్తారు.

ఆర్థికంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన దిగుమతులకై విదేశీమారకద్రవ్యంపై ఆధారపడాలి. ఈ విదేశీమారకద్రవ్యాన్ని సంపాదించడానికి, విదేశీమార్కెట్‌లలో గిరాకీవున్న దేశాలను ఎగుమతి చేయడం ఒక సాధనం. ప్రతిరకం ఎగుమతులను పెంపొందించడానికి భారత దేశం కంకణంవహించిందని అందరికీ తెలుసు.

....—

నిజామాబాదు జిల్లా రజక మహాసభ తేదీ మార్పు

నిజామాబాదు మే 4

ఈ నెల 6 న నిజామాబాదులో జరుగవలసిన జిల్లా రజక మహాసభ మే 18వ తేదికి వాయిదా వేయబడినదని మహాసభ ఆహ్వానసంఘార్యతులు శ్రీ డి. పెన్. రావు ఒక ప్రకటన చేశారు. జిల్లా రజక మహాసభను రాష్ట్ర లఘువంత్రమల మంత్రి డా॥ ఎం ఎస్. లక్ష్మీనరసయ్య ప్రారంభిస్తారని శ్రీ కె. వి. గంగాధర్ సభకు అధ్యక్షతవహిస్తారని శ్రీ రావు తమ ప్రకటనలో తెలియచేశారు.

పాకిస్తాన్‌లోకి జొరబడుతున్న నాగా విద్రోహులపై కాల్పులు

కాలైన్ ప్రాంతంలో రక్షణ దళాలచే

సిల్చార్, మే 4

ఇక్కడికి 85 మైళ్ళ దూరమునగల కాలైన్ ప్రాంతములో బాలేశ్వర్ నదిని దాటి దాదాపు 150 మంది సాయుధ నాగ తిరుగుబాటుదార్లు పాకిస్తాన్ భూభాగములో ప్రవేశిస్తుండగా సరిహద్దు రక్షణదళాలు వారిపై కాల్పులు జరిపాయి.

వాగదుండగుబు విచక్షణారహితముగా కాల్పులు జరుపడమువల్ల ఇట్టి చర్య అవసరమైందని చెప్పబడుతున్నది ఈ కాల్పులవల్ల నాగ తిరుగుబాటుదార్లలో కొందరు గాయపడినారు అయినా వారు పాకిస్తాన్‌లోకి తప్పించుకొని పారిపోయినారు.

ఈ కాల్పులు జరుగుతుండగా పాకిస్తాన్ సైనికులు నదికి ఆవలి వైపు చూస్తూ నిలబడినారు అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు వెంట డిప్యూటి కమిషనర్ ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి విచారణ జరుపడానికయి వెళ్ళారు.

మరికొన్ని వివరాలు

కాచార్ జిల్లాలోని పిర్నాగర్ సరిహద్దు పోస్టువద్ద భారత రక్షణ దళాలతో తలపడిన రెండు వందల నాగదుండగులలో చాలా భాగము పాకిస్తాన్‌కు పారిపోయారని తెలుస్తున్నది పాకిస్తానులో ప్రవేశించిన నాగవిద్రోహుల పాక్ సైనికులు నిరాయుధము చేసి సిల్హట్ వైపు తీసుకొని వెళ్ళారు.

భారత దళాలు నాగదుండగులపై జరిపిన కాల్పులలో పలువురు గాయపడటము జరిగింది వీరిలో చనిపోయిన వారి శవాలు సరిహద్దు నదిసుర్మాలో కాన్పించాయి. సుర్మా నది తూర్పుమధ్య పడిన వర్షాలవల్ల పొంగి ప్రవహిస్తున్నందువల్ల పలువురు నదిదాట శక్యంకాలేదు. వారు తిరిగి అడవులలోకి ప్రవేశించారు. వీరుగల ప్రదేశాల భారత రక్షణదళాలు చుట్టివేసినవి.

పిర్నాగర్, మాధాపూర్ మధ్య సుర్మానదిదాటిని పాకిస్తాన్‌లోకి తొరబడిన నాగవిద్రోహులు తమవద్దగల రైఫిళ్ళు, చేతిబాంబులు తేలికరకము మెషిన్‌గన్‌లు మోర్టార్‌ల పాకిస్తాన్ సైనిక అధికార్ల వశముచేశారట.

డా॥ సి. సంజుండయ్య

మాంచెస్టర్ లెక్సుపైల్ ఇన్స్టిట్యూటు ఉపాధ్యక్షుడుగా ఎన్నిక

లండన్, మే 4

బొంబాయి లెక్స్‌పైల్ రిసెర్చి అసోసియేషన్ సహాయ డైరెక్టరు డాక్టరు సి. సంజుండయ్య మాంచెస్టర్‌లోని బ్రిటిష్ లెక్స్‌పైల్ ఇన్స్టిట్యూట్ ఉపాధ్యక్షుడుగా ఎన్నికయినారు. ఈ గౌరవము పొందిన మొదటి భారతీయుడు శ్రీ సంజుండయ్య. మాంచెస్టర్ సంస్థలో 1947లో సభ్యుడయినారు. చాలా కాలము పరిశోధనలు చేసి చాలా ఉపకార వేతనాలు పొందినారు. 1949 లో పిహెచ్. డి డిగ్రీ లభించినది. బొంబాయి లెక్స్‌పైల్ రిసెర్చి అసోసియేషన్‌కు 1953 లో ఉపాధ్యక్షుడయినారు

పశ్చిమ బెంగాల్ పరిశ్రమలశాఖ డెప్యూటి డైరెక్టరు శ్రీ ప్రేమానంద కుందూకు "అసోసియేట్ షిప్ డిప్లొమా" ఇచ్చినది మాంచెస్టర్ ఇన్స్టిట్యూటు. దాదాపు 8000 మంది సభ్యులున్నారు. వారిలో ఎక్కువమంది విదేశీయులు పశ్చిమ పరిశ్రమ నిపుణులను తయారు చేయడము ఈ సంస్థ లక్ష్యము.

....—

కామన్‌వెల్తు దేశాలలో ప్రత్తి పంట

1960-61 లో అధికం

న్యూఢిల్లీ, మే 4

1960-61లో కామన్‌వెల్తు దేశాలలో 16,00,000 బేళ్ళ ప్రత్తి పండినది 1958-59 రికార్డు పంటకంటే ఇది కొన్నివందల బేళ్ళు తక్కువ. నైజీరియాలో ప్రత్తి పంట ఎక్కువ కావడమే దీనికి కారణము.

కమ్యూనిస్టేతర దేశాలన్నింటిలో కలిపి క్రిందటి సంవత్సరం ప్రత్తిరికార్డు పంట పండినదని మాంచెస్టర్‌లోని ప్రత్తిమండలి త్రైమాసిక పత్రిక ప్రకటించినది 1960లో కంటే నూటికి 1 వంతు ఎక్కువ ప్రత్తి పండినది.

భారత దేశంలో ఎక్కువ నూలు తయారైనదనికూడా ఆ పత్రిక ప్రకటించినది.

.....

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కొత్త డైరెక్టర్

హైదరాబాదు, మే 4

వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ మొహమ్మద్ వీర్ షబీర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ డైరెక్టర్ పదవీ స్వీకారము చేశారు.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మే 6 ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శకలం (విజయవాడ నుండి రిలే). 7-30 అమరవాణి (విజయవాడ నుండి రిలే). 7-45 బెంగాలీబాయ్: ఖయాల్, 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్స్‌ట్యూన్స్, 8-35 మంద్రసంగీతము 8.45 పిల్లలకు పాటలు 9-00 బచ్చోంకేలియే, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రీజగ్, 1-00 గంగవల్లి, 1-50 తె-వా. 2-00 ప్రాదేశిక్ మరాఠీ సంగీత్. 2-10 ఉ-వా. 2.20 బాలవినోదము, 4-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి 7-00 తె-వా. 7-15 ఖేల్ కే మైదాన్‌మేం క్రీడా సమీక్ష (ఉర్దూ), 7-30 వాద్యబృందము: నిలయ విద్వాంసులు, 8-00 చిత్రసీమ, 8.30 ఢిల్లీ నుండి రిలే, 8-45 బెంగాలీబాయ్: ఖయాల్. 9.00 ఆం-వా. 9-15 ఉ-వా. 9-30 ఢిల్లీ నుండి రిలే, 9 45 నుగం సంగీత్, 10-00 బెంగాలీబాయ్: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె. 8.30 పద్మా గోపాలకృష్ణ తె. కుప్పుస్వామి: వయొలిన్, పుచ్చా సుబ్బారావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె. 2-10 శాస్త్రీయ సంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మోతీలాల్ నెహ్రూ ప్రసంగము, ఎమ్-ఎస్- రాజలింగం (హైదరాబాద్ నుండి రిలే), 7-30 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు, 8-00 చల్లపల్లి కృష్ణమూర్తి. 8-30 ఢిల్లీనుండి రిలే. 8-45 వాద్యసంగీతము, 9-00 ఆం-వా, 9- 5 లలిత సంగీతము: ఎస్. గోపాలరత్నం, 9.30 ఢిల్లీనుండి రిలే 9 45 శాస్త్రీయ సంగీతం, 10-00 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మూడేండ్ల బాలుని మృతి

రాయ్‌కూర్ క్యాంపులో అగ్నిప్రమాదం

హైదరాబాదు, మే 4

నిజామాబాదు జిల్లా కోటగిరి పోలీసు స్టేషనుపరిహద్దులలోని రాయ్‌కూర్ క్యాంపులో యీనెల 3 న తట స్థించిన అగ్ని ప్రమాదము వల్ల 14 పూరిండ్లు, 10 పశువులు దగ్ధమయ్యాయని మదనబాబు అనే మూడేండ్ల పిల్లవాడు మృతి చెందాడని తెలుస్తున్నది. ఈ అగ్నిప్రమాదం వల్ల రు-25 వేలు నష్టం వాటిల్లిందని అంచనా వేయబడినది.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6- 5 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మోతీలాల్ నెహ్రూ ప్రసంగము, ఎమ్-ఎస్- రాజలింగం (హైదరాబాద్ నుండి రిలే), 7-30 కల్పలత- శ్రోతలు కోరిన పాటలు, 8-00 చల్లపల్లి కృష్ణమూర్తి. 8-30 ఢిల్లీనుండి రిలే. 8-45 వాద్యసంగీతము, 9-00 ఆం-వా, 9- 5 లలిత సంగీతము: ఎస్. గోపాలరత్నం, 9.30 ఢిల్లీనుండి రిలే 9 45 శాస్త్రీయ సంగీతం, 10-00 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మైసూర్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప

బాగల్‌కోట్ నియోజక వర్గంనుండి పోటీ

బెంగుళూరు, మే 4

మైసూరుప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఎస్ నిజలింగప్ప బాగల్‌కోట్ నియోజక వర్గము నుండి మైసూర్ శాసనసభకు ఈనెల 27 న జరగే ఉపఎన్నికలలో పోటీచేయడానికి నామినేషన్ దాఖలు చేశారు. ఇతరులొకరుతో ఐదుగురు గూడా ఈ నియోజక వర్గము నుండి నామినేషనులు ఫైల్ చేశారు-

ఈ నియోజకవర్గమునుండి ఎన్నిక అయిన బి-టి- ముద్నాల్ (కాంగ్రెసు) చే రాజీనామా పెట్టించి శ్రీ నిజలింగప్పకు స్థానము కల్పించడానికి ఈ ఉపఎన్నిక జరిపించబడుతున్నది- కాంగ్రెసు హైకమాండు నిజలింగప్ప పోటీచేయడానికి అనుమతించింది-

కరీంనగర్ జిల్లా ఉర్దూ మహాసభ

హైదరాబాదు మే 4

కరీంనగర్‌లో రెండురోజుల పాటు జరుగనున్న కరీంనగర్ జిల్లా ఉర్దూ మహాసభకు రాష్ట్ర సమాచార శాఖా మంత్రి శ్రీ పి వి నరసింహారావు యీనెల ప్రారంభిస్తారు. జనాబ్ వాలీఉల్ రహిమాన్ సభకు అధ్యక్షత వహిస్తారు.

వేసంగి సెలవులైనా--

మీ స్నేహితులను, బంధువులను ఇక్కడ తప్పకుండా కలుసుకోవచ్చును.

విద్యార్థులు, యువతులు, తలిదండ్రులు అందరూ మెచ్చగా రజతోత్సవ వారానికి శరవేగంతో చేరుకుంటున్న తెలుగు చిత్రం

ఇప్పుడు సంయుక్త 22 వ వారం

జగపతి వారి

ఆరాధన



డబ్బుతో అల్లుణ్ణి తెచ్చాడు
తల్లిపోగానే తాడు పాముతాడు
ఆరాధనలో చూడండి.

నటీనటులు: సావిత్రి, వాగేశ్వరరావు, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, గిరిజ, రాజశ్రీ, రీటా మొదలగువారు.

దర్శకుడు: వి. మధుసూదనరావు

రహత్ రీగల్ (ముషీరాబాద్) (ఖైరతాబాద్)

శుక్ర, శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు:
2-45, 6-0 మరియు 9-30 గం॥

తప్పక చూడండి:

—వాణి ఫిల్మ్

6 వ మహత్తర వారం

వాసు ఫిల్మ్స్ (మద్రాస్) "రూప"

తారాగణం: వైజయంతిమాల, సునీల్‌దత్ మరియు ప్రాణ్.

నౌ-రంగ్ (ఎయిర్‌కండిషన్డు) ఫోన్: 4776.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

4 వ వారం: లక్ష్మి- నాందేడ్
8 వ వారం: చంద్రకాంత్- రాయ్‌చూర్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి.

ఫిల్మ్ ఫౌన్‌టెన్ సమర్పించు

బర్మారోడ్

తా: కుమ్‌కుమ్, మోతీసాగర్, విజయసోదరి.

సంగీతం: చిత్రగుప్త
సంభాషణలు: మజూర్
దర్శకత్వం: తారాహరీష్

ప్యాలెస్ హైదరాబాద్ — శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అలంకార్ సికింద్రాబాద్ — శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30

—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

భిలాయ్ ఉక్కు కర్మాగారం

1962 ఏప్రిల్ మాసంలో జరిగిన ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 4

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో 1962ఏప్రిల్ మాసంలో 98868 టన్నుల దుక్కుయినుము ఉత్పత్తి అయింది ఈ నెల ఉత్పత్తి ఫర్నేసులపాలుసరి ఉత్పత్తి శక్తిని మించింది. అంతేకాక గతంలో ఏనెలలో కూడా ఇంతఅధిక ఉత్పత్తి జరుగలేదు.

1962 ఏప్రిల్ 14వతేదీన ఆఉక్కుకర్మాగారానికు మూడు బ్లాస్టుఫర్నేసులలోకలిపి 810 టన్నుల దుక్కుఇనుము ఉత్పత్తి అయింది బ్లాస్టుఫర్నేసులో ఉపయోగించే నిమిత్తం సింటరింగ్ యంత్రాగారంలో 49752 టన్నుల సింటర్ ఉత్పత్తిఅయింది. ఏప్రిల్ నెలలో77020 టన్నుల ఉక్కుముద్దలు ఉత్పత్తి అయ్యాయి. రోలింగుమిల్లులో 68, 880 టన్నుల ఉక్కుకడ్డీలు తయారైనాయి. ఈ నెలలో అనేకమిల్లులలో ఉత్పత్తిచరాలుఇవి. ఉక్కుకడ్డీలు.554 70 టన్నులు. పట్టాలు ఉక్కు సామగ్రులు 18.588 టన్నులు. బ్యాపారపు మిల్లుఉత్పత్తులు 15.096 టన్నులు.

ఈ నెలలో 88671టన్నులు బ్లాస్టు ఫర్నేసు రాతిబొగ్గు కలుపు కొని మొత్తం 98688 టన్నుల రాతిబొగ్గు ఉత్పత్తి అయింది.

నేటి రాత్రి నేటి రాత్రి



సాగర్ టాకీసు- హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30.

6వ సంయుక్త వారం

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

(తెలుగు)

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు.

అశోక్ మనోహర్ మార్కండేయ

హైద్రాబాద్ నికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—పూర్ణా పిక్చర్స్ విడుదల

నేడే చూడండి: విజయవంతమైన 4 వ సంయుక్త వారం నేడే చూడండి:

నాకు కళ్ళు లేవు అయినా వాటిని నేను చూచి ఆనందించాను.
మంచి మనసుగల నా భర్త నాకు వాటిని ఏలా చూపించారో చిత్రంచూసి మీరే చెప్పండి.

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

(తెలుగు)

నిర్మాత: సి. సుందరం

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

తా॥ వాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, నాగభూషణం గుమ్మడి.

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్

హైద్రాబాద్ నికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

తదుపరిమార్పు: అశోక్ - నిజామాబాదు శ్రీ ఫిల్మ్స్ విడుదల

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkond Publication Ltd Golkonda Printing Press Hyderabad A. P.

ప్రజల ఆరోగ్యాన్ని అభివృద్ధి పరచుటకు కృషి

అన్ని వైద్య విధానాల వారు కలసి జరుపాలని కేంద్ర ఆరోగ్య మంత్రిణి సలహా

న్యూఢిల్లీ, మే 4

వివిధ వైద్యవిధానాలలో పనిచేసే వారు వివాదాలకు దిగకుండా జాతి ఆరోగ్యాన్ని అభివృద్ధిపరచుటకుకృషి చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలానాయర్ కోరారు.

అఖిలభారత దేశీయ ఔషధ నిర్మాతల సంఘపు రెండురోజుల సభలను ప్రారంభిస్తూ డాక్టర్ సుశీలానాయర్ వివిధ కారణాలవల్ల మన దేశంలో ఆరోగ్యస్థాయి సరిగా లేదన్నారు. పంచవర్ష ప్రణాళికలలో వివిధ స్కీములచేర్చి దేశ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయుటకు కృషిచేస్తున్నామన్నారు వీరు.

ఏబది సంవత్సరాల తర్వాత దేశం ఎంత ఉజ్జ్వలముగా ఉండగలదో వర్ణించి లాభంలేదని ఇప్పుడున్న సాధన సంపత్తిలోనే ఆరోగ్య పరిస్థితుల అభివృద్ధి చేయడానికి కృషిచేయాలన్నారు- ఆ వైద్యవిధానములో లోపాలున్నాయని ఈ వైద్యవిధానములో లోపాలున్నాయని తగవులాడుకునే బదులు కలసికట్టుగా పని చేయాలని కోరారు-

గ్రామవార్తలు

7 వ లోక్ సహాయక్ సేన క్యాంపు

మహబూబ్‌నగర్, మే 4

7వ లోక్ సహాయక్ సేన క్యాంపు మూగింపు కార్యక్రమం గత నెల 30 న నిర్వహించబడినది మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కె. కె రెడ్డి క్యాంపులో శిక్షణ పొందిన సైనికులు అందచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. తర్వాత సైనికుల నుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ పాటిస్తూ కలసి కట్టుగా పనిచేయు శక్తి నలవర్చుకోవలసిందని హితవు చెప్పారు. క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ మేజర్ పి. ఆర్ క్లిష్టర్డు శిక్షణ శిబిరం నివేదికను అందచేశారు.

జవహర్ గ్రంథాలయ ఎన్నికలు

జడ్చర్ల, మే 4

స్థానిక జవహర్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశము శ్రీ కొత్త శేషవులు ఎం.ఎల్.ఏ. గారి ఆధ్వర్యమున ఈమధ్య గ్రంథాలయ భవనములో జరిగి ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి:

అధ్యక్షులు శ్రీ కొత్త రాములు, ఉపాధ్యక్షులు శ్రీ జి. వెంకట్రావు, కార్యదర్శి శ్రీవి. జంగయ్య,సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీ ఆర్. సత్యయ్య. మెంబర్లు : శ్రీయుతులు జి యోగానందం, కె. వెంకటయ్య, ఏహెచ్. రంగయ్య, టి. లక్ష్మయ్యగార్లు.

శుభ్రపీడులో "తోడునీడ" ప్రదర్శన

రేపాల, మే 4

ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం జిల్లాకులోని శుభ్రపీడు గ్రామంలో స్థానిక యువక మండలి సహాయార్థం గత నెల 30 వ తేదీన రేపాల "గ్రామ వెలుగు" నాట్యమండలి వారు శ్రీ కె. యల్. నరసింహారావు వ్రాసిన "తోడునీడ" నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీయుతులు జి. సోమేశ్వరరావు, జి. లక్ష్మీనారాయణ, వి. నరసింహం, బి. మంగయ్య, కె. శ్రీరమ, కె. లక్ష్మీనర్సయ్య, జి. నారాయణ ప్రదర్శనలో పాల్గొన్నారు. శ్రీయుతులు యం.వి.యన్. ఆచార్య,వేముల నరసింహం, వెంపటి సత్యనారాయణ సంగీతం నిర్వహించారు. ఈ నాటకానికి "శ్రీరామ కవచం" పాటలు వ్రాశారు.

ప్రదర్శనానంతరం యువకమండలి అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వరరావు నాట్యమండలిపాత్రధారులకూ, సాంకేతిక నిపుణులకూ వెండిపతకాలు బహూకరించారు (ఒ.వి)

కలకత్తాకు రాజేశ్వర దయాళ్ రాక

కలకత్తా, మే 4

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ రాజేశ్వర దయాళ్ నేటి ఉదయము ఢక్కా నుండి ఇక్కడికి వచ్చారు- ఢక్కాలోని పరిస్థితిపై ఎట్టి వ్యాఖ్యానాన్ని చేయడానికి వారు నిరాకరించారు- వీరు ఈరోజుసాయంత్రము ఢిల్లీ వెళ్ళి ప్రధాని నెహ్రూకు తూర్పుపాకిస్తాన్‌లోనిపరిస్థితినివివరించగలరు-

నగర వార్తలు

లైబ్రరీ సైన్సు సర్టిఫికెటుకోర్సు వేసవి తరగతులు

"లైబ్రరీ సైన్సు సర్టిఫికెట్" మూడు నెలల కోర్సుకు సంబంధించిన వేసవి తరగతులు యీనెల 14వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఈతరగతులను లైబ్రరీ సైన్సు ఇన్‌స్టిట్యూట్ హైద్రాబాదు వివేకవర్ధని కాలేజిలో సాయంత్రము 6 గంటలనుంచి 8 గంటలవరకు నడుపుతుంది.

చిన్నతరగతి నీటిపారుదల ఉద్యోగులు

హైద్రాబాద్, మే 4

పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌లక్రింద చిన్నతరగతి నీటిపారుదల శాఖలలో వర్గీకృతం పనిచేస్తున్న ఉద్యోగుల నందరిని జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాష్ట్ర స్థాయిలో చీఫ్ ఇంజనీర్‌ల పరిపాలక, సాంకేతిక కంట్రోలుక్రిందకు మారినట్లు ప్రభుత్వం తెలుపుతున్నది.

హైకోర్టు

హైద్రాబాదు. మే 4

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వేసవి సెలవుల అనంతరం జూన్ 8న తెరువబడుతుంది.

న్యాయమూర్తులు శ్రీయుతులు చంద్రశేఖరశాస్త్రి, వెంకటేశం ప్రతి మంగళవారం ఉదయం అర్జెంటు అప్లికేషన్‌లను పరిశీలించి పరిష్కరిస్తారు. వారుభయులు వెకేషన్ బెంచి వ్యాయమూర్తులుగా వ్యవహరిస్తారు

ముస్లిం మతప్రవక్త జన్మదినోత్సవం

హైద్రాబాద్ మే 4

ముల్లేపల్లిలో జనాబ్ యం. హెచ్. షరీఫ్ అనే కంట్రాక్టర్ నివాసంలో మొన్న ముస్లిమహిళలుకొందరు మతప్రవక్త దిన్మదినోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగినసభకు రాష్ట్రశాసనాలు కమ్యూనిటీశాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు. మౌలానాఅబూ యూసుఫ్, హెచ్. ఎన్. జి గౌస్ యం. యం. పాషా సభలో ఉపన్యసించారు

కోళ్ల చోరీకేసు

హైద్రాబాద్ మే 4

నగర 7వ మేజిస్ట్రేట్ శ్రీ. జమాబుద్దీన్ నిన్న ఒకదొంగతనం కేసులో రూపాయలు50పాషా స్వంతపూచీకత్తు యివ్వని కారణాన ముగ్గురు మగవారి భటుక స్త్రీలను వారియిద్దరు పసిపిల్లలతోసహా కోర్టుకస్టడికి పంపారు. ఈ ముగ్గురిపై కోళ్లదొంగతనం కేసు పెట్టబడినది.

ఇప్పట్లో అణ్వస్త్ర నిషేధ ఒప్పందం సాధ్యపడదు : ఉథాంట్

జెనీవా, మే 4

అణ్వస్త్రప్రయోగ నిషేధపు ఒప్పందం ఇప్పట్లో కుదిరే అవకాశాలు సక్రమంగా ఉన్నాయని నేడు విలేఖరుల గోష్ఠిలో ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటు అన్నాడు.

ఉథాంట్ నిన్న జెనీవా వచ్చి నిరాయుధీకరణ చర్చల సమావేశములో పాల్గొన్నాడు. ఆయన వివిధ దేశాల ప్రతినిధుల్ని కలిసి మాట్లాడాడు కూడా.

ప్రస్తుతం పసిఫిక్ ప్రాంతంలో సాగుతున్న అమెరికా ప్రయోగాలు, ఇప్పటికే తాము ప్రకటించి ఉన్న రష్యా ప్రయోగాలు అమలు జరుపబడిన పిమ్మట ఆ రెండు దేశాలూ అణ్వస్త్ర నిషేధపు ఒప్పందంపట్లదృష్టి పెట్టే సూచనలున్నాయని మాత్రం ఉథాంట్ అన్నాడు.

వేలం ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా మౌ॥ కొత్తపేట తాలూకా పర్కిజిల్లా హైద్రాబాదు పంచాయితీ కమిటి కాహాతులో వుండబడే యర్రగుంట రోడ్డుమీద టోల్ టేక్స్ ఖాయవరచుటకు 21-5-1962 సోమవారంరోజున కొత్తపేట గ్రామ పంచాయితీ హాలులో హర్రాజు చేయబడును.

ఇట్లు,
నల్ల నారాయణ
సర్పంచ్

శాసన మండలికి ద్వైవార్షిక ఎన్నికలు

29 స్థానాల భర్తీకై కార్యక్రమం ప్రకటన

హైద్రాబాద్, మే 4

రాష్ట్ర శాసన మండలిలోని 29 నియోజక వర్గాలకు జరగాల్సిఉన్న రెండేళ్ళ ఎన్నిక, ఉపఎన్నికకై నేడు కార్యక్రమం ప్రకటించబడింది. స్థానిక అధికారుల నియోజకవర్గాలు 11, పట్టభద్రుల నియోజక వర్గాలు 3, టీచర్ల నియోజకవర్గాలు 5 భర్తీ కావాలి. శాసనసభ సభ్యులు మరో 10 మందిని ఎన్నుకుంటారు.

శ్రీకాకుళంనుండి 2, విశాఖపట్నం, నుండి 2. కృష్ణ, కడప,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండల నుండి ఒకొక్కటి చొప్పున స్థానికాధికారుల నియోజకవర్గాలకు; పట్టభద్రుల నియోజకవర్గాలకై శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు 1, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు 1, కృష్ణా, గుంటూరు జిల్లాలకు 1 స్థానాలకు; ఉపాధ్యాయులకై శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు 1, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరులకు 1. కృష్ణాజిల్లా ఉపాధ్యాయులకై 1, గుంటూరు జిల్లాకై 1, నిజామాబాదు, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకై 1 స్థానాలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నుకోవలసిన 10 స్థానాలు భర్తీకావల్సి ఉంటాయి.

స్థానికాధికారుల నియోజకవర్గాల నిమిత్తము నామినేషన్ల చివరితేదీ మే 21. పరిశీలన 23న జరుగుతుంది. ఉపసంహరణలకు చివరితేదీ మే 26 ఎన్నికలు జూన్ 15 నుండి 18 లోగా పూర్తవుతాయి.

పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల నిమిత్తంనామినేషన్ల చివరి తేదీ జూన్ 8 పరిశీలన 11, ఉపసంహరణకు చివరితేదీ 14. ఎన్నికలు జూలై 8 నుండి 12లోగా పూర్తవుతాయి.

శాసనసభా సభ్యులు ఎన్నుకొనే స్థానాలకై నామినేషన్ల చివరి తేదీ జూన్ 8, పరిశీలన 11, ఉపసంహరణకు చివరితేదీ 14 ఎన్నికలు 25నుండి 28 లోగా పూర్తవుతాయి.

లక్ష్యాన్ని అధిగమించి డి.డి.టి. ఉత్పత్తి

హిందూస్థాన్ క్రిమిసంహారక ఔషధాల ఫ్యాక్టరీ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మే 4

ఢిల్లీ ఆల్వాయిలోగల రెండు ప్రభుత్వ డి-డి-టి- ఫ్యాక్టరీలు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి యి.48,83,488 విలువగల సరుకును అదనముగా ఉత్పత్తి చేశాయి. ఢిల్లీలోని డి-డి-టి-ఫ్యాక్టరీ 1449-95 మెట్రిక్ టన్నుల డి- డి- టిని ఆల్వాయిలోని ఫ్యాక్టరీ 1871.32 మెట్రిక్ టన్నుల డి-డి-టిని ఉత్పత్తి చేశాయి.

హిందూస్థాన్ క్రిమిసంహారక ఔషధాల ఫ్యాక్టరీ లిమిటెడ్ శాలూకు 1960-61 వార్షిక నివేదికలో పైవివరాలు తెలియచేయబడ్డాయి. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో ఆ నివేదికను నిన్న రాజ్యసభకు సమర్పించారు.

హిందూస్థాన్ క్రిమిసంహారక ఔషధాల కంపెనీ నిర్వహణ విషయంలో ప్రపంచ శిశుసంక్షేమ సంస్థతో చేసుకొన్న ఒప్పందం మేరకు 1960 డిసెంబరు 31 వరకూ ఆ ఫ్యాక్టరీ లాభనష్టాలు ఆలించక పనిచేసినదనీ, ఈ పరిస్థితి 1960-61 వరకూ కొనసాగాలని డైరెక్టర్ల బోర్డు నిర్ణయించినదనీ ఆ నివేదికలో తెలియచేశారు. ఈ నిర్ణయము ఫలితంగా 1247987 రూపాయల మిగులును కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు తిరిగి యిచ్చేశారు.

సికింద్రాబాదులో పెట్టి ఆకారపు వాగన్ల తయారీ

న్యూఢిల్లీ, మే 4

సికింద్రాబాదులో పెట్టి ఆకారపు వాగన్లు తయారు చేయడానికి తీసుకొన్నకర్తయానికి తుదిరూపము కలించడము జరిగిందనీ నిన్న లోకసభలో శ్రీ ఎం- ఆర్- కృష్ణా అడిగిన ప్రశ్నకు లిఖితముగా సమాధానం ఇస్తూ రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ తెలియజేశారు-సికింద్రాబాదులో 500 పెట్టి ఆకారపు వాగన్లు తయారు చేస్తారు.

ఉక్కు కర్మాగారాలకు ముడిసరుకులు, బొగ్గు ఎగుమతి నిమిత్తము ఇనుప ఖనిజం, ఇతర వాడకముచార్ల కొరకు బొగ్గు రవాణా చేసేందుకుగాను పెట్టిఆకారపు వాగన్లుతెప్పించుకొంటూ వచ్చాముని, మన రవాణా అవసరాలు తీర్చడానికిగాను తృతీయ ప్రణాళికాంతమునాటికి సుమారుగా 24.00 పెట్టి ఆకారపు వాగన్లు అవసరమవుతాయనీకూడా ఆయన తెలిపారు.

భువనగిరి కేంద్రసహకార బ్యాంకుకుమరోలక్షమంజూర్

టాకాఆధ్వర్యాన రైసుమిల్లు ఏర్పాటునకు కూడా సహాయం: ఆర్థికమంత్రి హామీ

భువనగిరి, మే 4

ఈమధ్య భువనగిరి, రామన్నపేట తాలూకా సహకార సంస్థల పక్షమున సహకార సమ్మేళనము భువనగిరి పట్టణములో జరుపబడినది- ఆర్థిక, సహకార శాఖామాత్యులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సమక్షమున కేంద్ర సహకార సమితి అధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారి అధ్యక్షతన ఈ సదస్సు జరుపబడినది. శ్రీ జి. చంద్రశేఖరము (సహకార సంఘముల రిజిస్ట్రార్) ప్రారంభోత్సవము చేసిరి. ఈ సదస్సులో 18 ముఖ్య తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి. ఇందుకు సమాధానముగా మంత్రి భువనగిరి కేంద్ర సహకార బ్యాంకునకు లోగడ ప్రభుత్వముచే యివ్వబడిన లక్షరూపాయల వాటా ధనముకాక మరియొక లక్ష రూపాయలు ఇచ్చుటకును భువనగిరి పట్టణమునకల సహకార గృహ నిర్మాణ సంఘమునకు ధనసహాయము ఇవ్వించగలమనిభువనగిరిటాకావత్తమున రైసుమిల్లుగాని లేక ఆముదాల మిల్లుగాని స్థాపించుటకుగాను ధన సహాయము చేయుటకు హామీఇచ్చిరి. ఈ సందర్భములో ఆవ్యోనసంఘము నిర్ణయించిన దిగువ ఉత్తమ సహకారులకు, సహకార సంఘములకు మంత్రి బహుమతులు అందజేసిరి.

శ్రీ యస్. నెన్నయ్య (భువనగిరి టాకా కార్యదర్శి) సువర్ణ పతకము, వ్యవసాయ సహకార పరపతి సంఘము వెల్మిపెడు వెండికప్పు, వ్యవసాయ సహకార పరపతి సంఘము అనాజిపురము వెండికప్పు, వ్యవసాయ సహకార పరపతి సంఘం,యం-తుర్కపల్లి వెండికప్పు, విశాల సహకార పరపతి సంఘం సుద్దాల వెండికప్పు, విశాల సహకార పరపతి సంఘము బొల్లేపల్లి, భువనగిరి టాకా పక్షమున భువనగిరిలో రూ. 35,000ల ఖర్చుతో నిర్మించబడిన గోదామునకు మంత్రి పారితోషికోత్సవము జరిపిరి. సూర్యాపేట తాలూకాలో మంజూరయిన నెమ్మికల్ గొట్టివారి రోడ్డు పని వెంటనే ప్రారంభించే ప్రయత్నాలు చేయగలననికూడా హామీనిచ్చిరి.

ఆవ్యోన సంఘ అధ్యక్షులు కేంద్ర సహకార బ్యాంకు భువనగిరి అధ్యక్షులు శ్రీ కె. పురుషోత్తమ రెడ్డి ధన్యవాదములతో సదస్సుసమాప్తము చేయబడినది. రాత్రి కేంద్ర సహకార బ్యాంకు భువనగిరిలో విందు జరిగిన పిమ్మట కూచిపూడి భరత నాట్యము జరిగినది.

(మొదటిపేజి తరువాయి)

అతిథిగృహంవైపున శుభ్రంగా ఉంచి మిగిలిన ప్రాంతంలో చెత్తను అలాగే ఉంచివేస్తున్నారు. ముఖ్యంగా కొత్త పేటలోనూ, బ్రాహ్మణ వీధి లోనూ ఈ అపరిశుభ్రత కనిపిస్తుంది. పోతే గవర్నరుపేటలో ఏలూరురోడ్డుప్రక్కన దుల విషయం కూడా ఎవరూ పట్టించుకోవడములేదు

విజయవాడవేడి-మాంసాన్నపేట

విజయవాడలో ఎండలు ఎక్కువ అవుతున్నాయి. నిన్నటి ఉష్ణోగ్రత 112 ఫారెన్‌హీటు ఉన్నది. ప్రజలు మధ్యాహ్నము ఆయేటప్పటికి వీధులలోనికి రావడానికి జంకుతున్నారు.

పనివిల్లలను, వృద్ధులను గ్రీష్మకాలమునుంచి తప్పించడము కష్టముగా ఉన్నది.

రైల్వేస్టేషన్‌లోనూ, బస్సుస్టాండు వద్ద ప్రయాణీకుల యాతన వర్ణనాతీతంగా ఉంది. సాయంత్రము అయేటప్పటికి కృష్ణాబ్యారేజిమీద వాహ్యాళికి పురజనులు గుంపులుగాచేరి చల్లగాలిని అనుభవిస్తున్నారు.

ఈ ఏడాది మామిడి కాయలు మార్కెట్టులో ఎక్కువగానే కనిపిస్తున్నాయి. చిన్నరసాలు పాతిక మూడు రూపాయలు. పెద్దరసాలు పాతిక 6 రూపాయలవరకు అమ్ముతున్నారు.

ఇది మందకోత కాయలు. బాగిన పల్లి కాయలుకూడా విపరీతముగానే వచ్చినా కాయ 25 నయాపైసలుపైన అమ్ముతున్నారు.

అరటిపండ్లు, చక్రకేళీలు జబ్బరుకు తక్కువగా వస్తున్నాయని అంటున్నారు-

ఇతోధికంగా జనతా రైళ్లు

ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నదని షానవాజ్ ఖాన్: లోకసభలో రైల్వేబడ్జెట్ ఆమోదం

న్యూఢిల్లీ, మే 4

ప్రధానమయిన రూట్ల మీద మరిన్ని జనతా రైళ్ళను నడుపాలని రైల్వేబోర్డు గట్టిగా ఆలోచిస్తున్నట్లు కేంద్ర ఉపమంత్రి షానవాజ్ ఖాన్ నేడు లోకసభలో ప్రకటించారు.

అధికంగా జనతా రైళ్లు నడపాలన్న ఒక వర్గీయేటు సభ్యుని తీర్మానంపై చర్చలో పాల్గొంటూ షానవాజ్‌ఖాన్ రద్దీతగ్గించేందుకు తగు సౌకర్యాలతో ఎక్కువగా మూడోక్లాసు తరగతిపెట్టెలతో రైళ్లునడపాలనే ప్రభుత్వము భావిస్తున్నదన్నారు.

తీర్మాన వ్యతిరేకుడు శ్రీ ఎం. ఎల్- ద్వివేది (కాం) ఉపసంహరించుకున్నప్పటికి వ్యతిరేకులు ఓటింగ్‌ను కోరగా ఓటింగ్ తీసుకోబడింది. తీర్మానానుకూలముగా 25,వ్యతికూలముగా 108 ఓట్లువచ్చాయి.

అమృత్‌సర్- హౌరా, హౌరా-మద్రాసు,ఢిల్లీ- బొంబాయి, ఢిల్లీ-హౌరా, బొంబాయి- హౌరా, బొంబాయి, విజయవాడ, కథియవార్- అమిన్‌గాం, పూనా- బెంగుళూరు రూట్లమీద ఇంకా యెక్కువ జనతారైళ్ళు నడపడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని షానవాజ్ ఖాన్ తెలిపారు- ఎర్‌కండిషన్డ్ బోగీలు తీసివేయాలన్న సూచనకు జవాబిస్తూ మొత్తం 40వేల బోగీలలో 2 వందలు మాత్రమే ఏర్ కండిషన్డు బోగీలనీ వాటిని తీసివేసినా పరిస్థితి మారబోదనీ అన్నారు- మూడో క్లాసు వారికి అవకాశాలకయి రైల్వింగ్ బోగీలు కొన్నిపెట్టి తీసివేశామని ఆయన చెప్పారు.

నేడు లోకసభలో రైల్వే బడ్జెటు ఆమోదింపబడింది- రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ చర్చకు జవాబు ఇచ్చారు- ప్యాసింజర్ రైళ్ళన్నీ నష్టంతోనే నడుస్తున్నాయనీ ఇప్పటి టికెట్ ఛార్జీల పెంపుదలవల్ల కూడా ఆ నష్టం పూడదనీ ఢిల్లీ నగరాన్ని చుట్టూ రింగ్ రైల్వే నిర్మాణం అలోచనలో ఉందనీ సర్దార్ స్వర్ణసింగ్ తెలిపారు-

తప్పిపోయినాడు

చి॥ పి. రాజేశ్వరరావుకు తెల్పునది ఏమనగా మీ తాత, అమ్మ, నాయనమ్మగారలు చాలా విచారముగా ఉన్నారు. ఇది చూచిన వెంటనే బయలుదేరి రాగలవు.

నోటు:- సదరు ఫోటోలోగల అబ్బాయి ఎవరికైన అగపడిన ఈ క్రింది అడ్రసుపై తీసికొనివచ్చిన వారికి 116-00 రూ. బహూకరింతము ఖర్చులుకూడ మేమే భరింతుము.

పొద్దటూరి మల్లయ్య
కమీషన్ ఏజంట్ మంషాబాద్,
స్టేషన్ ఉందానగర్ (హై. బాద్)

సెంట్రల్ రైల్వే టెండర్ నోటీసు

బౌరంగాబాద్ రైల్వే స్టేషన్ వద్ద 1-6-62 నుండి రెండేళ్ళపాటు సైకిల్ స్టాండు నడుపుటకు టెండర్లు కోరబడుతున్నాయి. సీలువేసిన టెండర్లను రిజిస్టర్డు పోస్టులో (అక్నాలెడ్జుమెంట్ డ్యూగా) డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్), సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు చిరునామాకు కవరుపైన 'బౌరంగాబాద్ వద్ద సైకిల్ స్టాండు కొరకు టెండరు' అని వ్రాసి 15-5-1962 లోగా చేరునట్లు పంపవలెను.

18-5-62 సాయంత్రం 3 గంటలకు సికింద్రాబాద్, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు కార్యాలయంలో టెండర్లు విప్పుతారు.

ఇతర వివరాలకు స్టేషన్ మాస్టర్, బౌరంగాబాద్,సెంట్రల్ రైల్వేకుగాని, డివిజనల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌కుగాని వ్రాయవచ్చును.

నోటీసు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా మీర్ ముంతాజ్ అలీఖాన్ తండ్రి మీర్ విజారత్ అలీఖాన్ బహద్దుర్, వయస్సు 58 సంవత్సరములు రిటైర్డు సూపరింటెండెంట్ పి. డబ్ల్యు. డి. నిజాం ప్రభుత్వము.

(2) నిజాముస్నీసాబేగం, భర్త లేట్ మీర్ హసన్‌ఖాన్, వయస్సు 51 సం॥

(3) అప్పురున్నీసాబేగం, భర్త లేట్ అహమదుల్లాఖాన్ వయస్సు 49 సం॥

(4) గులాం మొహియుద్దీన్ తండ్రి లేట్ మీర్ ఖాదర్ అలీఖాన్ వయస్సు 22 సం॥ వృత్తి విద్యార్థి ఇంజనీరింగ్ కాలేజీ.

(5) దౌలత్ బేగం మారుపేరు పుల్లీబేగం, భర్త పేరు లేట్ మీర్ ఖాదర్ అలీఖాన్, వయస్సు 52 సం॥ 4 నెంబర్ యొక్క తల్లి.

(6) యాసీన్ బీ లేట్ మీర్ ఖాదర్ అలీఖాన్ రెండవ భార్య, వయస్సు 58 సం॥ 4 నెంబర్ యొక్క సవతితల్లి.

వీరందరూ కలిసి మా క్లయింట్లతో దిగువ నుదాహరించబడిన ఆస్తిని విక్రయించుటకు కాంట్రాక్టుచేసి యున్నారు. మా క్లయింట్లు "వైశ్యబ్యాంక్ లిమిటెడ్" ఒక జాయింట్ స్టాక్ బ్యాంకింగ్ కంపెనీ, దీని రిజిస్ట్రీ చేయబడిన కార్యాలయము వైశ్యబ్యాంక్ బిల్డింగ్, అవెన్యూరోడ్ బెంగుళూర్ పట్టణములో కలదు. దీనికి ప్రతినిధిత్వము వహించిన వారు దీని జనరల్ మేనేజర్ శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి కనుక పై కంట్రాక్టును అనుసరించి బయానా ధనం చెల్లించబడి యున్నది.

కాబట్టి ఏ వ్యక్తికి లేదా వ్యక్తులకు ఇట్టి ఆస్తి ఏ విధమైన హక్కు, శుక్తముఉన్నచో, మరియు విక్రయించి యున్నను, బదులు ఇచ్చిన కాకట్టుపెట్టబడిన, దాన పూర్వకముగా ఇవ్వబడిన ట్రస్టుచేయబడిన విశ్వాస్తిక ద్రవ్యముగా చెందియున్న స్వాధీనము కలిగియున్న తీసుకొన్న ఈజి మెంటు కలిగియున్న లేదా తదితర రీత్యా ఎట్టిహక్కు కలిగియున్న యెడల అట్టివారు తమ వద్దగల ఒరిజినల్ పత్రములు మరియు పైటిల్ డీడ్లతో దిగువ సంతకము చేసిన వారి కార్యాలయమునకు నేటి నుండి 4 దినములలో పంపవలెను. లేనిచో విక్రయ పత్రము చేయించుటలో జరుగును. మరియు ఏ విధమైనహక్కు బాధ్యతలు వున్నప్పటికిని అట్టివి చెల్లనేరవు.

ఆస్తి యొక్క వివరములు

పై బిల్డింగ్ యొక్క మొత్తము భాగము దీనిలో దుకాణములు, గ్యారేజు మరియు ఖాళీస్థలముచేరి యున్నవి. దీని మున్సిపల్ నెం. 15-1-615 నుండి 621 వరకు రెండు నెంబర్లుచేరి యున్నవి. మరియు 689 పాతనంబర్లు సి-1-729 నుండి 786, 788 మరియు 789 గలవి. విద్దంబర్ బజారులో నున్నది. దీనికి హద్దులు.

తూర్పు: మెయిన్ రోడ్
పడమర: ఫీల్‌ఖానా రోడ్
ఉత్తరము: సుబహానిబేగం యొక్క గృహము మరియు
దక్షిణము: వాజీబఫ్రోద్దీన్‌గారి గృహము.

ఇట్లు
సం॥ కె. ఆర్. కృష్ణయ్య చెట్టి,
సం॥ కె. బి. స్వామి గుప్త.
అడ్వొకేట్లు.
1-8-522 చిక్కడపల్లి, హైద్రాబాద్-20.